


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 29-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 43 సంచిక : 94 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పర్యాటకాభివృద్ధిలో విశాఖ 1

- పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలెక్కువ
- విశాఖలో పారిశుద్ధ్యం బాగుంది
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



విశాఖపట్నంః పర్యాటక అభివృద్ధిలో విశాఖను నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం రామకష్ణా బీచ్‌లో నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రపంచ దేశాలను విశాఖ నగరం ఆకర్షించే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. విశాఖను మించిన పర్యాటక నగరం దేశంలో మరొకటి లేదన్నారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి పర్యాటక రంగం దోహద పడుతుందన్నారు. సేవల రంగంలో పర్యాటక రంగం ముఖ్యమని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలకంటే పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విశాఖ నగరాన్ని కాలుష్య తరువాయి 2లో..

# నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది

- 323 మంది మహిళలను రక్షించాం
- ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్



విజయవాడ : గతేడాదితో పోలిస్తే 2018లో రాష్ట్రంలో నేరాలు 3.5 శాతం తగ్గాయని ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆర్పీ ఠాకూర్ తెలిపారు. 2017లో ఏపీలో మొత్తం 1.23 లక్షల కేసులు నమోదు కాగా... ఈ ఏడాది 1.11 లక్షల కేసులు నమోదైనట్లు వెల్లడించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 2018లో రైల్వే నేరాలను గణ నీయంగా తగ్గించామన్నారు. రోడ్డు ప్రమాదాలు 9.09 శాతం తగ్గాయని తెలిపారు. హత్యలు, కిడ్నాప్ వంటి నేరాలను నియంత్రినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది ఆర్థిక నేరాలు 29.22 శాతం పెరగగా...సైబర్ నేరాలు కూడా 25.67 శాతం పెరిగినట్లు వెల్లడించారు.

323 మంది మహిళలను రక్షించాం

ఆర్థిక నేరాలు, బ్యాంక్ లావాదేవీల సమయంలో ఉపయోగించే తరువాయి 2లో..

# ప్రయాణికులకు రైల్వే శుభవార్త



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది మొదటి నుంచి ప్రయాణికులకు భారీ రాయితీలు ప్రకటించింది భారతీయ రైల్వే. వర్గాల వారిగా 10 నుంచి 100 శాతం రాయితీలను ప్రకటిస్తున్నట్లు రైల్వే శాఖ ప్రజా సంబంధాల ముఖ్య అధికారి తెలిపారు. ఇప్పటికే తరువాయి 2లో..



# విశాఖలో ఎయిర్‌షోకు కేంద్రం నిరాకరణ

## నిర్ణీత సమయానికి రెడీ కాలేదు

విశాఖపట్నం: విశాఖ ఉత్సవాల్లో భాగంగా శు క్రవారం ప్రారంభం కావాల్సిన ఎయిర్ షో రద్దయింది. విశాఖ తీరంలో 9 యుద్ధ విమానాలతో 90 మంది నావికా సిబ్బందితో ఏర్పాటు చేయాలనుకున్న ఎయిర్ షోకు కేంద్రం నుంచి అనుమతులు రాకపోవడంతో కార్యక్రమాన్ని రద్దు చేయాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు.

నిర్ణీత సమయానికి ఏర్పాట్లు చేయకపోవడం, సమన్వయ లోపాలే కేంద్రం తరువాయి 2లో..

# జనవరి 1 నుంచి ఏపీ, తెలంగాణలో హైకోర్టుల ఏర్పాటు

అమరావతి: జనవరి 1 నుంచి ఏపీ, తెలంగాణ హైకోర్టుల ఏర్పాటుకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ మేరకు గవర్నర్ నరసింహన్‌తో ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. రాష్ట్రపతి నోటిఫికేషన్ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ సీఎం క్యాంప్ కార్యాలయంలో 8 కోర్టు హాల్స్, హైకోర్టు పరిపాలన భవనంగా ఆర్ అండ్ బీ కార్యాలయాన్ని వినియోగించు కోనున్నారు. జనవరి 1న ఏపీ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం చేస్తారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో ప్రమాణం చేయించనున్నారు గవర్నర్. జనవరి 1న ఉదయం 8.30కి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధాక ృష్ణన్ ప్రమాణస్వీకారం చేస్తారు. అదే రోజు ఉదయం 10.30కి విజయ వాడలో సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్ ప్రమాణస్వీకారం చేస్తారు.

# వచ్చే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తాం

- చంద్రబాబు ప్రచారంతో నష్టం జరగలేదు
- పొత్తుల వల్లే ఓడిపోయామనేది సరికాదు
- టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని.. ఓటమిపై సమీక్షించుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు తేడా ఉందని ఆయన ఆరోపిం చారు. ఒక్క శాతం ఓట్ల తేడా ఉన్న నియోజకవర్గాల్లోనూ వీవీప్యాట్ స్లిప్‌లను లెక్కపెట్టలేదని మండిపడ్డారు. ఎన్నికల్లో చోటు తరువాయి 2లో..

# 'జై తెలుగుదేశం వెబ్ పేజీపై చర్యలు తీసుకోవాలి'

## డీజీపీని కలిసిన కమలం నేతలు



విజయవాడ: తెలుగుదేశం పార్టీకి చెందిన జై తెలుగు దేశం వెబ్ పేజీపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ డిమాండ్ చేశారు.

శుక్రవారం సోషల్ మీడియా ద్వారా బీజేపీ పై తప్పుడు ప్రచారం చేస్తున్న తెలుగు దేశం పార్టీకి చెందిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డీజీపీని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జై తెలుగుదేశం వెబ్ పేజీలో బీజేపీ జాతీయ యువ మోర్చా అధ్యక్షురాలు పూనమ్ మహాజన్‌పై కథనాలు వస్తున్నాయని, పూనమ్ మహాజన్ వాట్సాప్ చాటింగ్ పేరుతో పోస్టింగులు.. వైఎస్సార్ సీపీ నేతల నుంచి పూనమ్ మహాజన్ డబ్బు డిమాండ్ చేస్తున్నట్లు విస్త ృతంగా తప్పుడు ప్రచారం జరుగుతోందని మండిపడ్డారు.

బీజేపీ-వైఎస్సార్ సీపీలు కలిసి పని చేస్తున్నాయంటూ రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోదీ గుంటూరు పర్యటనలో నిరసనలకు సీఎం పిలుపునిచ్చారని అన్నారు.

సీఎం పిలుపు నేపథ్యంలో ఏపీ పోలీసులు ప్రధానికి ఏ మేరకు భద్రత కల్పిస్తారోనని అనుమానం వ్యక్తం చేశారు. అమిత్ షాపై తిరుపతి వద్ద జరిగిన దాడి ఘటనలో పోలీసుల పాత్ర ఏమిటో అందరికీ తెలుసునన్నారు.

# ఏపీలో పేపర్ లెస్ గవర్నెన్స్



## టెక్నాలజీ వినియోగంతోనే 15 శాతం వృద్ధి సాధ్యం

## మంత్రి నారా లోకేష్

సింగపూర్: ఏపీలో సింగల్ సోర్స్ ఆఫ్ ట్రూత్ ఏర్పాటుకు ఈ- ప్రగతిని తీసుకొచ్చామని మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రస్తుతం సింగపూర్ పర్యటలనో ఉన్న లోకేష్ అక్కడ ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో ఐలాండ్స్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివ ృద్ధి చేస్తామని అన్నారు. అయితే వీటి అభివ ృద్ధికి సింగపూర్ సహకారం కావాలని కోరారు. "ఏపీలో ప్రస్తుతం 11.22 శాతం వృద్ధి సాధించాం. ఏపీలో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాం. టెక్నాలజీ వినియోగంతోనే 15 శాతం వృద్ధి సాధ్యమవుతుంది. ఏపీలో పేపర్ లెస్ గవర్నెన్స్, కేబినెట్, రియల్ టైమ్ గవర్నెన్స్ అమలు చేస్తున్నాం. దీనికోసం రాష్ట్రంలో 10 లక్షల ఐవోటీ పరికరాల్ని వాడుతున్నాం. నీరు, రోడ్ల నాణ్యత తెలుసుకునేందుకు డ్రోన్లు, సెన్సార్లు వాడుతున్నాం" అని మంత్రి లోకేష్ అన్నారు.






# సగం జీతం పింఛన్‌గా ఇవ్వాలి

## అంగన్వాడీ అసోసియేషన్ ఏఐటియుసి జిల్లా సమితి డిమాండ్



రోలుగుంట : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కార్మికుల అందరికీ కనీసవేతనం రూ.18వేలు అమలు చేయాలని అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని రోలుగుంటలో అంగన్వాడీలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ రిటైర్డ్ అయిన అంగన్వాడీ కార్యకర్తలకు జీతంలో సగం పింఛన్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయి మూడేళ్లు గడుస్తున్నా సామాజిక పింఛన్ కూడా అందకుండా అడ్డంకిగా వెబ్‌సైట్‌లో ప్రభుత్వ ఉద్యోగి అని ఉన్న నమోదును ప్రభుత్వం తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. జీతం రూ.10వేలు చేసినప్పటికీ విపరీతమైన పనిభారంతో అంగన్వాడీలు ఆందోళనకు గురవుతున్నారన్నారు. నూతన అంగన్వాడీ కేంద్రాల్లో సైతం మరుగుదొడ్లు, ఫ్యాన్లు, లైట్లు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.దేశవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో జనవరి 8, 9 తేదీల్లో కార్మికులందరూ పాల్గని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం అధికారులకు నోటీసులనుఅందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.మణి, సహాయ కార్యదర్శి కృష్ణవేణి, రాజేశ్వరి, జగద, ఆనంత తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అమరావతి సందర్శన



విజయనగరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీ నుండి 13 జిల్లాల్లో గల మండలాల నుంచి అమరావతి సందర్శన ప్రారంభమైందని జిల్లా జాయింట్ కలెక్టర్-2 జె.సీతారామారావు తెలిపారు. ముందుగా జిల్లా కురుపాం మండలం నుంచి 80 మందిని గురువారం రాత్రి అమరావతి సందర్శనకు అవకాశం కల్పించామని తెలిపారు. ఈమేరకు వారు వెళ్ళున్న బస్సును జెండా ఊపి ప్రారంభించారు.

ఫిబ్రవరి 10వ తేదీ వరకు జిల్లా నుండి రెండుమండలాలకు చెందిన 80 మందిని సందర్శనకు తీసుకెళ్ళి అక్కడ ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు సందర్శకులు చూస్తారని వారికి భోజన సదుపాయాలు సి.ఆర్.డి.ఎ. ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

## బుచ్చన్నపాలెం, శీతయ్యపాలెం గ్రామాల్లో

# ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం



నర్సీపట్నం : నర్సీపట్నం ఏబిఎం జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఎన్‌ఎస్‌-ఎస్ ప్రత్యేక సేవా శిబిరం 2వ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం నర్సీపట్నం మండలం బుచ్చన్నపాలెం, శీతయ్యపాలెం గ్రామాల్లో వాలంటీర్లు శ్రమదానం చేశారు. రామకోవెల, వాటర్ ట్యాంకు పరిసరాల్లో చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి, వ్యర్ధ వస్తువులను పారవేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం వద్ద ఉన్న పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రామకృష్ణ, పి.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను కళాశాల ప్రిన్సిపాల్, ఎన్‌ఎస్‌-ఎస్ చైర్మన్ ఎ.గిరిబాబు సందర్శించారు.



భీమునిపట్నం భీమిలి మండలం చిప్పాడలో వున్న దీవిస్ కంపినీవారు విశాఖ ఉత్సవాలకు ఐదు లక్షల చెక్కును అందిస్తున్న దీవిస్ కంపినీ ప్రతినిధులు సురేష్ కుమార్, ప్రసాద్‌లు ఎపిపిసిబి ఇ ఇ లక్ష్మినారాయణకు అందజేసారు.

# సబ్‌స్టేషన్లకు ఫోన్ నెంబర్లు కేటాయింపు

నాతవరం : మండలంలోని మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లకు ఉన్నతాధికారులు ప్రత్యేక సెల్ నెంబర్లు కేటాయించారని విద్యుత్‌శాఖ జేఈ దాసరి చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులు ఆయా నంబర్లలో సంప్రదించాలని కోరారు. నాతవరం సబ్‌స్టేషన్‌కు 9490614722, గన్నవరం మెట్ట వద్ద సబ్‌స్టేషన్‌కు 9493178524, చినగొలు గొండపేట సబ్‌స్టేషన్‌కు 9493178485 నంబర్లు కేటాయించారన్నారు. నాతవరం సబ్‌స్టేషన్ పరిధిలోని బెన్నవరం, ములగపూడి, యరకంపేట డొంకాడ, డి.యర్రవరం, జిల్లేడుపూడి, చెర్లోపాలెం, తాండవ జంక్షన్, వెన్నలపాలెం, మర్రిపాలెం, మాదంపూడి, బాపన్నపేట, ఎల్లవరం, వల్సంపేట, మాధవనగరం, తాండవ, చమ్మచింత, గుమ్మిడుగొండ, మన్యపురట్ల గ్రామాలు ఉన్నాయన్నారు. గన్నవరం మెట్ట సబ్‌స్టేషన్ పరిధిలో గాంధీనగరం, శృంగవరం, యంబి.పట్నం, శరభవరం, ఉప్పరగూడెం, ఏపిపురం, వైబి.పట్నం, గన్నవరం, వైబి.అగ్రహారం, విబి.అగ్రహారం పంచాయతీలు ఉన్నాయన్నారు. చినగొలుగొండపేట సబ్‌స్టేషన్ పరిధిలో పి.జగ్గంపేట, పికెగూడెం, కెవి.శరభవరం, పెదగొలుగొండపేట, వెదురుపల్లి, గునుపూడి, సరుగుడు పంచాయతీలు ఉన్నాయన్నారు. ఆయా గ్రామాల వినియోగదారులు సంబంధిత నంబర్లలో సబ్‌స్టేషన్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

# వచ్చే నెల 15 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్

గొలుగొండ : కేడిపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తారక యువసేన ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 19వ తేదీ వరకు జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని తారక్ యువసేన సభ్యులు సిహెచ్.శేఖర్, శేఖర్, సంతోష్, ప్రశాంత్ తెలిపారు. వాలీబాల్‌టోర్నమెంట్ 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరుగుతాయన్నారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.12వేలు, ద్వితీయ బహుమతి రూ.8వేలు అని తెలిపారు. వాలీబాల్ ఆడేందుకు ఆసక్తి గల వారు జనవరి 14వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కబడ్డీ పోటీలు 18 నుంచి 19 వరకు జరుగుతాయన్నారు. 17వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఎంట్రీ ఫీజు రూ.500 అని తెలిపారు. కేడిపేట జెడ్పీహెచ్ స్కూల్‌లో వాలీబాల్, కబడ్డీ పోటీలు మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్‌లైట్ల మధ్య మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. దూర ప్రాంతాల క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయం కొరకు ముందుగా కమిటీ వారిని సంప్రదించాలని సూచించారు. మరెన్ని వివరాలకు 8331836998, 8500371713, 9533933146, 9493356415 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# అత్యంత భక్తి శ్రద్దలతో చామంతి పుష్పోత్సవం

రావులపాలెం : విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం మాఘమాసమని, అందుచే మాఘమాసంలో భక్తులు విష్ణువును అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారని ఆలయ అర్చకులు పి. జనార్ధన కేశవమూర్తి అన్నారు. స్థానిక ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు పి. జనార్ధనకేశవమూర్తి బ్రహ్మత్వంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి విశేషంగా చామంతి పుష్పములతో సహస్ర నామార్చన నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం గ్రామ ప్రదక్షిణ, విశ్వక్సేన పూజ, స్వామి మూలవిరాట్‌కు అభిషేకం, అర్చన అలంకార దర్శనానంతరం స్వామి అమ్మవార్లకు మహిళలచే విశేషంగా కుంకుమార్చనతోపాటు శాంతి కళ్యాణము, హెూమము, పూర్ణాహుతి కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, చిన్నకెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మిమిక్రీ దినోత్సవం

విజయనగరం: ప్రపంచ మిమిక్రీ దినోత్సవం సందర్భంగా అలయన్స్‌క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన మిమిక్రీ దినోత్సవం కన్నులపండువగా సాగింది. ఈ ఉత్సవంలో ఉత్తరాంధ్ర స్థాయిలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంకు చెందిన కళాకారులు తమ ప్రదర్శనతో అలరించారు.

**మొదటి పేజీ తరువాయి**

# నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది

ఓటీపీల ద్వారా 185 కోట్ల రూపాయల మేర మోసాలు జరిగినట్లు డీజీపీ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుండటం వల్లే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని... ఇటువంటి నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక ద ృష్టి సారిస్తామని వెల్లడించారు. 323 మంది మహిళలను అక్రమ రవాణా నుంచి రక్షించామన్నారు. అగ్రిగోల్డ్ కేసులో 77 కోట్ల ఆస్తులను కోర్టు అటాచ్ చేసినట్లు తెలిపారు.

# ప్రయాణికులకు రైల్వే శుభవార్త

కొన్ని వర్గాల ప్రయాణికులకు రైల్వే శాఖ కొన్ని రకాల రాయితీలు ఇస్తోంది. తాజాగా ఎల్‌బీటీక్యూ వర్గాలకు సైతం రైల్వే శాఖ నుంచి భారీ రాయితీ లభించింది. 60 ఏళ్లకు పైబడిన ట్రాన్స్‌జెండర్ ప్రయాణికులకు 40 శాతం రాయితీని ప్రకటిచింది భారతీయ రైల్వే శాఖ.

జాతీయ రైల్వే ప్రజా సంబంధాల ముఖ్య అధికారి సునిల్ ఉదాసి మాట్లాడుతూ "ట్రాన్స్‌జెండర్లలోని వయోవృద్ధ ప్రయాణికులకు టికెట్ల కొనుగోలులో 40 శాతం రాయితీ ప్రకటిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఇది వచ్చే సంవత్సరం జనవరి 1 నుంచి అమలులోకి రానుంది" అని అన్నారు.

ఇదే కాకుండా 53 విభిన్న కేటగిరీల్లో 10 నుంచి 100 శాతం రాయితీలను రైల్వే శాఖ ప్రకటించింది. విద్యార్థుల ఇంటి ప్రయాణానికి, విద్యాపరమైన టూర్లకు 50 శాతం రాయితీనిచ్చింది. షెడ్యూల్డ్ ట్రైబ్స్ విద్యార్థులకు ఇది 75 శాతమని పేర్కొంది. ఇది రెండవ తరగతి, స్లీపర్‌కు వర్తిస్తుందని రైల్వే శాఖ పేర్కొంది.

# విశాఖలో ఎయిర్‌షోకు కేంద్రం నిరాకరణ

నుంచి అనుమతులు రాకపోవడానికి ముఖ్య కారణంగా కనిపిస్తున్నాయి. గత వారం ఎయిర్ షో నిర్వాహకులు విశాఖపట్నం వచ్చి ఆర్కే బీచ్, ఇతర ప్రాంతాలను పరిశీలించి నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరుతూ రక్షణ శాఖకు లేఖ పంపినప్పటికీ సమయం మించి పోవడంతో కేంద్రం అనుమతి నిరాకరించినట్లు తెలుస్తోంది.

# వచ్చే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తాం

చేసుకున్న ఇలాంటి తప్పులను రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా కనీస స్పందన లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ప్రచారంతో ఎలాంటి నష్టం జరగలేదని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. పొత్తుల వల్లే ఓడిపోయామనేది సరికాదని, అయితే పొత్తులు విషయంలో కొంత ముందుగా నిర్ణయం తీసుకుంటే మరింత లాభం కలిగేదని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం ప్రమాణస్వీకారం చేసి రోజులు గడుస్తున్నా.. ఇప్పటివరకూ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయకపోవటం, అసెంబ్లీని సమావేశపరచకపోవటం దారుణమని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులపై అధిష్ఠానంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్ చెప్పారు.

# పర్యాటకాభివృద్ధిలో విశాఖ 1

రహిత నగరంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. రానున్న కాలంలో విద్యుత్ వాహనాలు అందుబాటులోకి వస్తాయన్నారు. నాలుగేళ్లలో 20 వేల గదులు నిర్మించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రతీ నెలా నగరంలో ఒక ఉత్సవాన్ని నిర్వహించాలని సూచించారు. విశాఖపట్నంలో ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. స్కూభా డైవింగ్ ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్పారు. వచ్చే జూన్ నాటికి విశాఖపట్నానికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా గోదావరి జలాలను




అందిస్తామన్నారు. తొందరలో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు టెండర్లు పిలుస్తామని అన్నారు. కాకినాడ వరకు బీచ్‌లను ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయన్నారు. విశాఖ న1 ప్రశాంతనగరమని, భూకబ్జాలకు, నేరాలకు అవకాశం ఉండకూడదన్నారు. బుద్ధిజం అభివృద్ధికి అవకాశాలున్నాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి, లేపాక్షిలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. అరకు వేలి, లంబసింగిలో సమ్మర్ రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్నంలో పారిశుద్ధ్యం బాగుందని, జివిఎంసి కమిషనర్‌ను అభినందించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, నగారా వాయిద్యాన్ని వాయించి ఉత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ విశాఖ ఉత్సవ్ నిర్వహణపై ప్రారంభోపన్యాసం చేశారు. విశాఖ ఉత్సవ్ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, కార్మిక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎం.పి. ఎం. శ్రీనివాసరావు, ఈస్టన్ నేవల్ కమాండ్ చీఫ్ కరంబీర్ సింగ్, శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, బండారు సత్యనారాయణ మూర్తి, వీసీ వీఎంఆర్ డిఎ కమిషనర్ బసంత్ కుమార్, జివిఎంసి కమిషనర్ ఎం. హరిహర నారాయణన్, జాయింట్ కలెక్టర్ జి. సృజన, సీపీ మహేష్ చంద్ర లడ్డా తదితరులు పాల్గొన్నారు.



# అయ్యన్న టీ 15లో ఫైనల్ మ్యాచ్‌కు విజయం నాతవరం టీమ్

నాతవరం: నాతవరం అయ్యన్న టీ 15లో ఫైనల్‌లో నాతవరం ఓల్డ్‌మంక్ టీమ్ విజేతగా నిలిచింది. జిల్లేడుపూడి, నాతవరం హోరాహోరి పోటీల్లో ఈ టీమ్ విజేతగా నిలిచింది. దీనికి నాతవరం మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ మ్యాచ్‌ను అయ్యన్న తనయుడు విజయ్ వీక్షించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నంలో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌లకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక ఎంపెయర్లను తీసుకువస్తామన్నారు. ఫైనల్స్‌లో నిబంధనల ప్రకారం ప్యాడ్స్, బ్లౌజులు అన్ని వాడాలన్నారు.

ఫైనల్‌లో జరిగే మ్యాచ్‌లకు ప్రత్యేక దుస్తులను అందజేస్తామన్నారు. కనీఎరుగని రీతిలో ఈ మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు. ఈ మ్యాచ్‌లను తిలకించేందుకు నాతవరం మండలానికి ప్రత్యేకంగా ఒక గ్యాలరీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఇదే స్ఫూర్తిని ఫైనల్‌లో కనబర్చి బాగా ఆడి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమలో టీడీపీ పార్టీ మండలాధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తాండవ చైర్మన్ పి.కొండబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ అబ్బారావు, టీడీపీ యూత్ ప్రధాన కార్యదర్శి శెట్టి లోవ, సోషల్ మీడియా ప్రతినిధి శెట్టి గోపి, కోఆప్షన్ సభ్యులు చీపురుపల్లి రాజా పాల్గొన్నారు.

# అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా వైజ్ఞానిక వేడుకలు



భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో జ్ఞాన 2కె 18 జాతీయ స్థాయి వైజ్ఞానిక వేడుకులను శుక్రవారం విశాఖ స్టీల్ ప్లాంట్ చైర్మన్ పదోష్ కుమార్ రత్, ఫిన్ టెక్ ఎకో సిస్టమ్ సి.ఇ.ఓ. వైజాగ్ ఎస్ ధర్మేంద్ర, లు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అవంతీ విద్యాసంస్థల చైర్మన్ మరియు అనకాపల్లి ఎం.పి. ముత్తంశెట్టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వ విద్యాలయాలు మరియు ఎ.ఇ సి.టి.ఇ. శాస్త్ర సాంకేతిక విప్లవంనకు అనుగుణంగా నిరంతరం సిలబస్ లో మార్పులు చేస్తున్నాయని వాటికీ అ న ు గ ు ణ ం గా విద్యార్డులలో నైపుణ్యాన్ని పెంపోదించి జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు నిర్మాణానికి ఈ జ్ఞాన సంబధమైన వేడుకలు ఎంతగానో తోడ్పడతాయని భవిష్యత్ లో నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నైపుణ్య వంతులగా కృషి చెయాలని విద్యార్డులు ఉద్యోగ సంపాదన కన్నా పారిశ్రామిక వ్యక్తులు గా ఎదిగి ఉద్యోగ కల్పనకు పాటుపడాలని అని తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ చైర్మన్ పదోష్ కుమార్ రత్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆంగ్ల బాష పై నైపుణ్యాన్ని సంపాదించి ఈ గ్లోబ్ పై ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధం కావాలని ఇది తరగతి పాఠ్య పుస్తకాలలోని మూల సిద్ధాంతాలు మరియు వాటి ప్రయోగాత్మక నైపుణ్యం పైన ఆదారపడుతుందని లేదా సాధ్యం అని తెలిపారు. ఫిన్ టెక్ ఎకో సిస్టమ్ సి.ఇ.ఓ. వైజాగ్ ఎస్ ధర్మేంద్ర మాట్లాడుతూ స్థానిక గ్రామీణ విద్యార్డులలో శాస్త్ర సాంకేతిక పరిశోదన రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించుటకు విద్యార్డుల నూతన ఆలోచనలను పెంపోదించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ ప్రాంతాలలో వర్క్ షాపులు,సెమినార్స్, కాన్ఫిరెన్స్ లు నిర్వహించి విద్యార్డుల నైపుణ్యాన్ని పెంపొందించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్ వి.గణేష్ మాట్లాడుతూ ఈ జ్ఞాన 2కె 18 వైజ్ఞానిక వేడుకు విద్యార్డుల నూతన సాంకేతిక ఆలోచనలకు నైపుణ్యానికి ఒక వేదిక అని ఈ కార్యక్రమం లో వివిధ జిల్లాల నుండి సుమారు మూడు వందల మంది విద్యార్డులు పాల్గొన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో,జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎమ్ ప్రియాంక,ఎం.డి శ్రావణ కుమార్,వైస్ ప్రిసిడేంట్ ఎం.నంధిష్ డైరెక్టర్ లు ఎ,చంద్రశేఖర్ వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా యాదవ సంక్షేమ సంఘం క్యాలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి యనమల



విశాఖపట్నం: జిల్లా యాదవ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ఆవిష్కరించారు. శుక్రవారం విశాఖ పర్యటనకు వచ్చిన ఆయనను యాదవ సంక్షేమ అధ్యక్షుడు భరణికాన రామారావుతో పాటు సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సంఘం క్యాలెం డర్‌ను ఆవిష్కరించిన అనంతరం సంఘం సభ్యులతో ఇష్టాగోష్టి చర్చలు జరిపారు.

ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం ప్రతినిథులు ఉప్పిలి అప్పలకొండ యాదవ్, కోరాడ అప్పారావు, రవీశ్వరరావు, గొంప అప్పారావు, నక్కా కనకరాజు, సారిపిల్లి గోవింద్, యడ్ల లక్ష్మణరావు, ఈగల సత్యం, గుమ్మడి నర్సింగరావు, ఆల్సి అప్పలనారాయణ, బొట్టా వెంకట రమణ, గొంప ధర్మారావు, మొల్లి లక్ష్మణరావు, ఒమ్మి తులసీదాసు, పీతల మహేష్, గొలగాని శ్రీనివాస్, మొల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు



కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిధి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు ప్రారంభమైనట్లు గ్యార్వి షరీఫ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు షేక్ .నూరి తెలియజేశారు. ఈమేరకు గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న గ్యార్వి షరీఫ్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం కోలనీలో మహిళలు, చిన్నారులు ఖురాన్ పఠించారు .

సాయంత్రం హజ్రత్ గౌస్ పాక్ చందనోత్సవ ర్యాలీ మద్రిపాలెం తదితర ప్రాంతాల్లో నిర్వహించారు . అనంతరం రాత్రి 9 గంటలకు కొలనీలో ఉన్న గౌస్ పాక్ నిషాని వద్ద ఫాతెహా నిర్వహించారు . అదేవిధంగా శనివారం సాయంత్రం నగరంలో ప్రముఖ మౌలానాలతో తక్రిర్ నిర్వహిస్తామని రాత్రి అమ్ దావత్ ( అన్నసమరాధన ) నిర్వహిస్తామని కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మద్రిపాలెం , మురళీనగర్ తదితర ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరు కానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో గ్యార్వి షరీఫ్ ఉత్సవ కమిటీ కార్యదర్శి సుభాని ( సోనీ ) సభ్యులు , జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ -ఈ -అల్ ఖాదిర్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో స్థానిక ముస్లిం సోదరులు, మహిళలు పాల్గున్నారు.

## జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు



సింహాచలంః 72వ వార్డు పరిధి సింహపురి కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సామజిక భవనంలో జోరుగా కొనసాగుతోంది. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని జోరుగా సాగిస్తున్నారు.

సభ్యత్వ నమోదు కొరకు చుట్టుపక్కల ప్రజలు భారీగా హాజరై సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారు. శుక్రవారం టీడీపీ జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ మరియు 72వ వార్డు అధ్యక్షుడు పిసిని వరాహ నరసింహం నమోదు కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండారు చొరవతో రేకుల షెడ్లకు అనుమతి



సింహాచలం : స్థానిక 72వ వార్డు పరిధి అప్పన్నపాలెంలో పూరి గుడిసెల్లో నివాసముంటున్న 16 నిరుపేద కుటుంబాలకు పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చొరవతో వారికి రేకులు షెడ్లు వేసుకొనుటకు దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ అనుమతి మంజూరు చేశారు. శుక్రవారం దేవస్థానం భూ పరిరక్షణ విభాగ ఏ.ఈ.ఓ. నక్కా ఆనంద కుమార్ సూపరింటెండెంట్ సిరిపురపు మహేష్ మరియు రవీంద్ర వచ్చి షెడ్ పనులు ప్రారంభించుకోమని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, 72వ వార్డు అధ్యక్షుడు పిసిని వరాహ నరసింహం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలి

**మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు .. - 2019 డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ**



విశాఖపట్నంః శ్రీ మహా కామేశ్వరి పీఠం వ్యవస్థాపకులు, పీఠాధిపతులు మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు సారథ్యంలో స్థానిక హోటల్ మేఘాలయలో 2019 క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కృతమైంది. 2019 క్యాలెండర్‌ను, డైరీని ఆచార్య సార్వభౌమ డా॥ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యన్న పంతులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 ఎన్నికలు సజావుగా సాగాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగపరచుకొని దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమర్థవంతమైన నీతి, నిజాయితీ గల నాయకులను ఎన్నుకునే సమయం ఆసన్నమైందని అందువలన రాజనీతి కలిగిన రాష్ట్రం కోసం, దేశం కోసం అహర్నిశలు కృషి చేసే నిస్వార్థ సేవలందించే వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. మనం ఎన్నుకున్నటువంటి వ్యక్తిని బట్టి దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికలు ఎంతో విలువైనవని అందువలన ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. వచ్చే సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని మహాకామేశ్వరి అమ్మవారి యొక్క దివ్యానుగ్రహం ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆశీర్వదించారు. నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలను అందరికీ అందజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణలో పీఠం ఉత్తర పీఠాధిపతి మహా మహా శక్తి దేవి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, జె.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో కనులపండువగా శ్రీనివాస కల్యాణం



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులతో శ్రీనివాసుని కళ్యాణం కనులపండువగా జరిగింది. ఈ శ్రీనివాసుని కళ్యాణంలో యలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త యువి రమణ మూర్తిరాజు, బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి ,ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

## 31న షాపుల అద్దె వేలం పాట

రావికమతం : కొత్తకోట గ్రామంలో శివకేశవస్వామి ఆలయానికి సంబంధించి నూతనంగా నిర్మించిన దుకాణాలను మూడేళ్ల అద్దెకి ఇవ్వడానికి ఈ నెల 31న వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. శివాలయానికి సంబంధించి 2, కేశవాలయానికి సంబంధించి రెండు దుకాణాలను పాడుకునే వారు రూ.1000 ధరావత్తు చెల్లించడంతో పాటు రూ.లక్ష సాల్వెన్సీ సమర్పించి ఆ రోజు ఉదయం పాటలో పాల్గనవచ్చునని చెప్పారు.

# ఏ.యస్.ఆర్ నగర్ గృహాల స్థల పరిశీలన

**- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అందరికి గృహాల కోసం ఏ.యస్.ఆర్ నగర్‌లో విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజుతో బాటు జివియంసి కమిషనర్ హరినారాయణన్ శుక్రవారం స్థల పరిశీలన జరిపారు.

పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, టిడ్‌కో యస్.ఇ ప్రసాద్, టాటా ఇన్ ఫ్రా ప్రతినిధులు తాటిచెట్ల పాలెం, ఏ.యస్.ఆర్ నగర్ (34వ వార్డు) లో స్థలాన్ని, లేఅవుట్ మ్యాప్‌లను పరిశీలించారు. అందరికి గృహాలు లక్ష్యంతో పది బ్లాకులలో 480 గృహాల నిర్మాణ డి.పి.ఆర్.ను పరిశీలించారు. అర్హులందరికీ గృహాలు నిర్మిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని విశాఖ తూర్పు శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు కాలనీవాసులకు హామి నిచ్చారు. పర్యటనలో నాలుగవజోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏసిపి అమ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.



అనంతరం ఏ.యస్.ఆర్.నగర్ అన్న క్యాంటీన్, 17వ వార్డు చినవాల్తేరులోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించి పలుసూచనలు చేశారు. ప్రజలకు రుచికరమైన, శుచికరమైన భోజనాలను 5 రూపాయలకే అందిసు ్తన్నందున ఎటువంటి లోపం, ఫిర్యాదులు లేకుండా నిర్వహించాలని సూచించారు. పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఇ.ఇ నరశింహారావు, ఏసిపి అమ్మాజీరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అగ్రిగోల్డ్ బాధితుల బాసట సంఘం సమావేశం



విశాఖపట్నం : అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ సమావేశాన్ని ఈ నె 29న నగరంలో గల వైసీపీ పార్టీ కార్యాయంలో నిర్వహించనున్నట్లు సంఘం విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు ఎన్.కృష్ణంరాజు తెలిపారు. మద్దిపాలెంలో గల పార్టీ కార్యాయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన కమిటీ కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అప్పిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్య నారా యణ హాజరవుతారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలిచేందుకు వైసీపీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీకి రాష్ట్ర అధ్యక్షుడిగా అప్పిరెడ్డి వ్యవహరిస్తున్నారని, అదేవిధంగా పార్టీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణలతో అత్యున్నత కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది కన్వీనర్లు నియమించడం జరిగిందన్నారు.

వారిలో ఈ నాలుగు జిల్లాలకు చెందిన కన్వీనర్లతో శనివారం విశాఖలో సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వచ్చే నె 3వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాయాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వెైడిశిచారు. అగ్రిగోల్డ్ బాధితులశీతా ధె%ర్యంగా ఉండాలని, ప్రతి రూపాయి కూడా అగ్రిగోల్డ్ బాధితులకు ఇప్పించడమే ధ్యేయంగా జగన్ ఈ కమిటీను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే కట్టిన ప్రతి పైసా తిరిగి ఇవ్వటం జరుగుతుందన్నారు.

ఈ విలేకరు సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ కన్వీనర్లు దాడి సత్యనారాయణ (పశ్చిమం) పామేటి బాబ్జీ,(ఉత్తరం) మొల్లి అప్పారావు,(తూర్పు) రవిరెడ్డి, పీతల వాసు,(దక్షణ) తదితరులు పాల్గొన్నారు.

## డిశంబరు 30 ఆదివారం మీసేవా కేంద్రాలు తెరచి ఉంటాయి

- కమిషనర్ హరినారాయణన్

**- 31 లోగా ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను వడ్డీ లేకుండా చెల్లించండి**
**- 2018-19 రెండవ అర్ధ సంవత్సరానికి పన్నులు చెల్లించండి**
**- పన్ను చెల్లింపు దారులు మీసేవకేంద్రం, జోనల్ కార్యాలయం ఆన్‌లైన్, పురసేవా యాప్ ద్వారా చెల్లింవచ్చు**
**- ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లించండి - నగర అభివృద్ధికి సహకరించండి**

విశాఖపట్నం : జివియంసికి చెల్లించవలసిన ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను వడ్డీ లేకుండా డిశంబరు 31 వ తేదివరకు చెల్లించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. డిశంబరు 30వ తేది ఆదివారం కూడా అన్ని మీసేవ కేంద్రాలు తెరచి ఉంటాయని తెలిపారు. 2018-19 రెండవ అర్ధ సంవత్సరం నకు పన్నులు చెల్లించాలని కోరారు. పన్ను చెల్లింపుదారులు మీసేవ కేంద్రం, జోనల్ కార్యాలయం, ఆన్‌లైన్ ద్వారా మరియు పురసేవా యాప్ ద్వారా చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ప్రజలు ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను చెల్లించాలని నగర అభివృద్ధికి సహకరించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మాకిరెడ్డి అప్పారావు 49వ జన్మదిన వేడుకలు



**అప్పారావుకు కేక్ తినిపిస్తున్న సన్యాసిపాత్రుడు**

నర్సీపట్నం : నర్సీపట్నం నూకాంబిక ఆలయ చైర్మన్ మాకిరెడ్డి అప్పారావు 49వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం స్థానిక 1వ వార్డు బిసి కాలనీలోని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముందుగా మార్కెట్ అప్పారావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్ అప్పారావు సతీమణి విజయ కుమారి ఎంతో సేవా భావం కలిగిన గాని ఎల్లప్పుడూ ప్రజా సేవే పరమావధిగా ఉంటారని అన్నారు. అంతేకాకుండా తన వార్డు ప్రజలకు తన వంతుగా ఏదో విధంగా సేవ చేయాలని తపనతో ఎల్లప్పుడు ఉంటారన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం తన వారు ప్రజలకు ఏదో ఒక వాగ్దానం చేయడమే కాకుండా దానికి కట్టుబడి తనవంతుగా సాయం సాయం చెయ్యడం అనేది ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. తన వార్డులోని ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చిన సుఖం వచ్చిన అన్నింటికీ తను ముందు ఉండదన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్దులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేశారు. వార్డులోని నూతనంగా వేసిన సిమెంట్ రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. వార్డు ప్రజలందరికీ శివాలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గని మార్కెట్ మాకిరెడ్డి అప్పారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# వేతనాలు చెల్లించాలని ధర్నా



అరకులోయ : మన్యం ఆశ్రమ, మరియు గురుకుల పాఠశాలలో థర్డ్ పార్టీ అవుట్ సోర్సింగ్ విధులు గత కొన్నేళ్ళగా నిర్వహిస్తున్న హెల్త్ అసిస్టెంట్స్,ఎ.ఎన్.ఎం లకు ఐ.టి.డి.ఎ అధికారులు గత 7 నెలల నుండి వేతనాలు చెల్లించక పోవడంతో వీళ్ళ కుటుంబ సభ్యులు పిల్ల,పాపలతో 8 రోజుల నుండి పాడేరు ఐ.టి.డి.ఎ ఎదుట ఆకలి మంటతో ధర్న చేస్తున్న వీళ్ళ బాదాలు అర్ధం చేసుకునే నాధుడు లేడని కన్నీరు మున్నీరు అవుతున్నారు పండగ వచింది జీతాలు లేవు తమ కుటుంబంతో ఎలా బ్రతకాలి ఒక పూట తిండికి కుడా తినలేక కరువైంది అని ఆవేదన పడి ధర్న చేస్తున్నమన్నారు తమ యొక్క డిమాండ్స్ కనీస వేతనం ఇవ్వాలి.థర్డ్ పార్టీ లేకుండనె తమకు ప్రభుత్వం ద్వారానే విధులు కొనసాగించాలి 7 నెలల బకాయి వేతనం వెంటనే చెల్లించాలి డిమాండ్ చేస్తున్నారు తమ యొక్క సమస్యలు ఐ.టి.డి.ఎ అధికారి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంటనే పరిష్కారం చెయ్యకపోతే చావునైన చస్తాం కాని ఇంకా ఇంకా ఆందోళన చెయ్యడం తప్పదు అన్నారు ఈ ధర్నా కార్యక్రమం హరి,అర్జున్ హెల్త్ సిబ్బంది బారిమొత్తంలో పాల్గొని ధర్న చేస్తున్నారు

విజయభాను

సంపాదకీయం

# న్యాయం దక్కింది

తెలంగాణ రాష్ట్రానికి కొత్త సంవత్సర కానుక అన్నట్టుగా, సొంత హైకోర్టును ఏర్పాటు చేస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయడం హర్షణీయం. సొంత హైకోర్టు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. ఎన్నోసార్లు కేంద్రాన్ని సంప్రదించడంతో పాటు, స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తి చేశారు. భిన్న రూపాలలో ఒత్తిడి తెస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించడం వల్లనే ఇవాళ మనకంటూ హైకోర్టును సాధించుకున్నాం. ఎంతోకాలంగా తెలంగాణవారే కాదు, ఏపీలోని న్యాయవాదులు కూడా తమకు ప్రత్యేక హైకోర్టు ఉండాలని కోరుతున్నారు. గుంటూరులోని న్యాయవాదులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయినా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన కుయుక్తులతో అవరోధాలు కల్పిస్తూ వచ్చారు. దీనివల్ల హైకోర్టును ఏర్పాటు చేయడంలో ఇప్పటికే ఎంతో ఆలస్యమైంది. చంద్రబాబు చెడగొట్టు బుద్ధులు ప్రధాని మోదీకి ఇప్పటికే అర్థం కావడం మనకు కలిసి వచ్చింది. ఇప్పటికైనా హైకోర్టు ఏర్పాటు అయిందీ అంటే కేంద్రం సానుకూలంగా స్పందించడం వల్లనే. అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ తొలిసారిగా ప్రధాని మోదీని కలిసిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే హైకోర్టు ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల కావడం గమనార్హం. హైకోర్టు సాధనలో మన ఎంపీలు చేసిన కృషిని కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలె. కేసీఆర్ మార్గదర్శనం మేరకు వారు చేపట్టిన కార్యాచరణ మూలంగా కేంద్రంపై ఒత్తిడి పెరిగింది. మన ఎంపీలు ప్రధానిని, న్యాయశాఖ మంత్రిని అనేకసార్లు కలిసి విజ్ఞప్తులు చేశారు. పార్లమెంటును స్తంభింపజేయడం, వాకౌట్లు చేయడం మొదలుకొని అనేక విధాల ఒత్తిడి తెచ్చారు. పార్లమెంటులో జాతీయపార్టీల వారు కాకుండా తెలంగాణ రాజకీయశక్తికి ప్రాతినిధ్యం వహించే ఎంపీలు ఉంటేనే మన హక్కులు, ప్రయోజనాల కోసం కృషి చేస్తారనడానికి హైకోర్టు సాధించిన తీరే నిదర్శనం. తెలంగాణ ఒక రాష్ట్రంగా హైకోర్టును కలిగి ఉండటం మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. సొంత రాష్ట్రం ఉండటంతోపాటు మనకంటూ హైకోర్టు ఉండటమనేది మన స్వపరిపాలనకు సూచన. మనకంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ, నాటి యూపీఏ ప్రభుత్వం విభజనను అసంపూర్తిగా చేయడం వల్ల అనేక సమస్యలు తలెత్తున్నాయి. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తగవులమారితనం జగద్విదితం. మెడలు బట్టి గెంటేస్తే చూరు పట్టుకొని యాళ్లాడుతడు అన్నట్టుగా విభజన సమస్యలను అనవసరంగా సాగదీస్తున్నాడు. తనకు నష్టమైనా సరే, ఇతరులకు లాభం జరుగకూడదనే వింత మానసిక జాడ్యం వల్ల కావచ్చు, చంద్రబాబు అనేక రకాలుగా తెలంగాణను వేధించడమే పనిగా పెట్టుకున్నాడు. ఐదేండ్ల వరకు విద్యుత్ సరఫరా చేయాలనే నిబంధన విభజన చట్టంలో ఉన్నప్పటికీ, దానిని అమలుపరుచలేదు. తెలంగాణకు విద్యుత్ అమ్ముకోవడం వల్ల ఏపీకి లాభమే తప్ప నష్టం లేదు. అయినా తెలంగాణ రైతులు కరెంటు లేక గోసపడాలనే దుర్బుద్ధితో విద్యుత్ సరఫరా చేయలేదు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారిస్తే, ఏపీ ప్రభుత్వం తగవులతో కాలం గడిపిందని సాక్షాత్తు ప్రధాని మోదీ పార్లమెంటులో వెల్లడించారు. అయినా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో నేర్పుగా కేంద్రాన్ని మెప్పిస్తూ రాష్ట్ర ప్రయోజనాలు సాధించడం అభినందనీయం. కేంద్రంలో, రాష్ట్రంలో వేర్వేరు పార్టీలు ఉన్నప్పటికీ, కేంద్ర, రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధమైన సమన్వయం, సామరస్య సంబంధాలు ఉండాలనే కేసీఆర్ విధానం సత్ఫలితాలను ఇచ్చింది. చంద్రబాబు వైఖరి వల్ల తెలంగాణ, ఏపీ రాష్ట్రాల మధ్య ఇంకా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. నదీ జలాల వివాదం, విభజన చట్టంలోని తొమ్మిదవ, పదవ షెడ్యూలు సంస్థల పంపకాలు మొదలైనవి కీలకమైనవి. తాము వాడుకోనప్పటికీ, ఇప్పటికీ సచివాలయ భవనాలను చంద్రబాబు ఖాళీ చేయక పోవడం మరో వింత! ఎదుటి పక్షం ఎంత దిగజారినప్పటికీ, మన మంచితనంతో చిక్కుముళ్ళను విప్పుకోవాలనే విధానాన్ని కేసీఆర్ అనుసరిస్తున్నారు. కేంద్రం కూడా తదనుగుణంగా స్పందించాలె. దాదాపు ఆరు దశాబ్దాలుగా తెలంగాణ పరాయి పాలనలో ఎంతో నష్టపోయింది. రాజధాని హైదరాబాద్‌ను మినహాయిస్తే, మిగతా జిల్లాలన్నీ వెనుబడినవే. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలా సహకరించవలసిన బాధ్యత కేంద్రంపై ఉన్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానికి సమర్పించిన విజ్ఞాపనలలో విభజన సమస్యలే కాదు, అభివృద్ధి పథకాలు కూడా ఉన్నాయి. కొన్ని సమస్యలు నిధులతో ముడిపడినవి కూడా కాదు. కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీ నిధులు ఇచ్చి ఆదుకోవడం కేంద్రం బాధ్యత.

# సామాన్యుని చేరువగా 'గాజుగ్లాసు' ప్రచారం



విజయనగరం : సామాన్యునికి గుర్తుండే గుర్తు గాజుగ్లాసని అది సామాన్యునికి సంకేతమని జనసేన పార్టీ నాయకులుదళిత ఐక్యవేదిక అధ్యక్షులు ఆదాడ మోహనరావు అన్నారు. బియ్యల టపేట గ్రామంలో ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జనసేన ప్రజల కోసం పుట్టిందని వారి మనోగతాలకు తగ్గట్టుగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. పార్టీ మానిఫెస్టోకు అందరికి వివరించారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణ, యూత్ లీడర్ పిడుగు సతీష్, సోషల్ జస్టిస్ సభ్యులు పంచాన వెంకటేష్, ఎస్.సాయి, పరమేష్, తేజ, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఒ అమృతకుమార్



గొలుగొండ : గొలుగొండ మండల పరిధిలోని పాతమల్లంపేట, ఎఎల్‌పురం క్లస్టర్‌లోని ఆరు పాఠశాలలను శుక్రవారం గొలుగొండ ఇన్‌చార్జ్ ఎంఇఒ టి.అమృత కుమార్ తనిఖీ చేశారు. దీనిలో 20శాతం టీచర్లు సెలవులో ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొలుగొండ, పాతమల్లంపేట పాఠశాలకు మంజూరైన ప్రహరీ గోడల నిర్మాణం కొరకు ఎస్ఎంసి ఒత్తిడి చేయాలని సూచించడం జరిగిందన్నారు. పాతమల్లంపేట ఉన్నత పాఠశాల శిధిలావస్థ దశలో ఉన్న మూడు తరగతుల స్థానే కొత్త భవనాలు నిర్మించుటకు ప్రతిపాదనలు ఎస్ఎస్ఎ పంపడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. చోద్యం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో తరచూ టీచర్లను డిప్యూటేషన్‌పై పంపించడం నా దృష్టికి తీసుకొని రావడంతో అనవసరమైన డిప్యూటేషన్ రద్దు చేయుటకు చర్యలు తీసుకోవడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. అనంతరం ఏఎల్‌పురం హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. గుడ్లు ఒలిచి పిల్లలకు సరఫరా చేయాలని, సాంబారులో తగినన్ని కూరగాయలు వేయాలని, ఆకుకూరలు వారంలో రెండు సార్లు పెట్టాలని, ఆడపిల్లలకు, మగపిల్లకు వేరువేరు భవనాల వరండాల్లో వడ్డించి వద్దీ తగ్గించాలని మిడ్డేమిల్ నిర్వాహకులను ఆదేశించారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు ఒకే మిడ్డేమిల్ ఏజెన్సీ చేయడంతో గుడ్ల విషయంలో ఏ చిన్న పగులు, లోపం ఏర్పడినా కాలేజీ విద్యార్థులు తరచూ ఆందోళన చేయడం వలన సమస్యగా ఉందని, ఎస్ఎంసి తీర్మానం చేసిన కాలేజికి నేరుగా వాళ్ల క్యాంపస్‌లో మిడ్డేమిల్స్ వండి వడ్డించేలా చర్యలు తీసుకొనుటకు డిఇఒకు ప్రతిపాదనలు పంపడానికి నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలో హెచ్ఎంలు అందరితో సమావేశమై అత్యవసర సమస్యలపై చర్చించనున్నట్లు ఎంఇఒ అమృతకుమార్ తెలిపారు.

# వెదురు సాగు, ఉత్పత్తులపై అవగాహన సదస్సు



నర్సీపట్నం : బాంబో మిషన్ ద్వారా పోరంబోకు భూముల్లో గానీ, ప్రైవేటు భూముల్లో గానీ, గ్రామకంఠంలో గానీ వెదురుపల్లి నాటి వాటి ద్వారా ఆదాయం పొందాలని స్టేట్ సిల్వి కల్చరిస్ట్ రవిశంకర్‌వర్మ సూచించారు. శుక్రవారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో వెదురు సాగు, ఉత్తత్తులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గన్న రవిశంకర్‌వర్మ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వెదురు మొక్కలను వాటి ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. వెదురుపై ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. బాంబో మిషన్ ద్వారా రైతులకు నాలుగున్నర హెక్టార్ల లోపు ఉన్నవారికి సబ్సిడి వర్తిస్తుందన్నారు. మార్కెటింగ్ ఉత్పత్తుల్లో నైపుణ్యం ఉన్న వారికే ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బాంబో ఉత్పత్తు యూనిట్లను స్థాపించినందుకు గాను నాబార్డు ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. అధిక దిగుబడులు, అధిక ఆదాయంవచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రైతుల పొలాల్లో ఉండే వెదురులకు రాబోయే కాలంలో పర్మిట్లు లేకుండా అమ్ముకోవచ్చునన్నారు. వెదురులో మొత్తం 103 రకాలు ఉండగా అందులో కొన్ని రకాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. పార్మర్ ప్రొడ్యూసర్ ఆగ్రనైజేషన్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

ఎక్కువగా మార్కెట్‌దారులు టెక్నాలజీని ఉపయోగించుకొని మార్కెట్ చేయాలన్నారు. కొన్ని వస్తువులకు ప్రభుత్వమే మార్కెట్ సదుపాయం కల్పిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఒ శేఖర్‌బాబు, ఫారెస్ట్ అధికారులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు, ఉత్పత్తిదారులు, మార్కెటింగ్ దారులు పాల్గొన్నారు.

# రామనారాయణంలో ప్రతిభా పరీక్షలు



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో రామాయణ ఘట్టాలపై ఆధ్యాత్మిక అంశాలతో కూడిన ప్రతిభా పరీక్షలను నిర్వహించారు. లక్కవరపుకోట ఎ పి మోడల్ స్కూల్‌కు చెందిన 100 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. విద్యార్థులకు రామనారాయణంలో వివిధ ఘట్టాలపై గల చిత్రాలను చూపి, వాటి విశేషాలను వివరించి అనంతరం వ్రాత పరీక్షను నిర్వహించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు ప్రాంగణం సిఈఓ టిఎల్ఎన్ మూర్తి, పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని మాధవీలతలు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, శ్రీనివాస రాజు, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

కవి సమయం

## దేవ దేవుని అవతరాలు- ప్రాముఖ్యత

మొదటి అవతారం : శ్రీ మన్నారాయణుని దివ్యరూపం
దానిని కేవలం పరమ యోగీంద్రులు మాత్రమే దర్శిస్తారు. ఆయన నాభి కమలం నుండి బ్రహ్మ జన్మించాడు. అతని అవయవాల్లో (బ్రహ్మ) లోకాలు కల్పింపబడ్డాయి.
రెండవ అవతారం : వరహావతారం : జగత్ సృష్టి కోసం పాతళంలోని భూమి నెత్తుతూ యచ్ఛేశుడై వరహారూపం ధరించాడు.
3వ అవతారం : నారదుడనే దేవర్షియై కర్మనిర్మోచకమయిన వైష్ణవతంత్రం చెప్పాడు.
4వ అవతారం : యీ అవతారం ధర్ముని పత్ని అయిన 'మూర్తి'కి నర నారాయణ మహర్షులుగా అవతరించారు.
5వ అవతారం : సిద్ధేశ్వరుడయిన కపిలుడు, అసురి అనే బ్రాహ్మణునకు, తత్వ సమూహాన్ని గురించి నిర్ణయం కల సాంఖ్యం ఉపదేశించాడు.
6వ అవతారం : అనసూయ యందు అత్రికి కుమారుడై అలర్కునికి, ప్రహ్లాదుడు మొ॥గు వారికి ఆత్మవిద్య బోధించాడు.
7వఅవతారంలో ఆకూతి యందు కుబికి జన్మించి యజ్ఞుడనే పేరుతో ప్రసిద్ధుడై దేవతలతో కలసి స్వాయంభువ మన్వంతరం రక్షించాడు.
8వ అవతారంలో మేరుదేవిని నాభికి జన్మించి ఉరుక్రిముడనే పేరుతో ప్రసిద్ధుడై విద్వాంసులకు పరమ హంస మార్గం ప్రకటించాడు.
9వ అవతారంలో మహర్షుల ప్రార్ధనలతో పృథుచక్రవర్తియై భూమిని ధీనువుగా చేసే సమస్త వస్తువులు సిరికాడు.
10వ అవతారంలో సముద్రాన్ని మధించేటప్పుడు తాబేలు రూపం ధరించి, మంద ర పర్వతాన్ని నేర్పుగా తన వీపు మీద నిలిపారు.

...కవితా రచన
శ్రీస్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

# పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : సప్తమి ఉ.9.57; ఉత్తర మ.2.13; రా.వ.10.13ల 11.45.

శనివారం 29-12-2018

**మేషం** : బంధువుల రాకవల్ల ఊహించని ఖర్చులు పెరుగుతాయి. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. కాంట్రాక్టర్లు పనివారలవల్ల సమస్యలకు, ఇబ్బందికి లోనవుతారు. చేపట్టిన పనిలో కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తి కానరా గలదు. సహోద్యోగులతో అభిప్రాయ బేధాలు తలెత్తే ఆస్కారం ఉంది,

**వృషభం** : జీవితబీమా, ఫిక్సిడ్ డిపాజిట్లకు సంబంధించిన సొమ్ము చేతి కందుతుంది. వ్యాపారాల్లో ఆటంకాలను అధిగమించటంతో పాటు అను భవం గడిస్తారు. విద్యార్థులకు తోటివారితో సఖ్యత నెలకొంటుంది. దూరప్రయాణాల్లో చికాకులు తప్పవు.

**మిధునం** : వ్రస్త్ర, బంగారం, వెండి రంగాలలో వారికి కలిసిరాగలదు. కంపెనీల ప్రభుత్వ సంస్థలతో లావాదేవీలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. జాగ్రత్త వహించండి. శెనగలు, వక్కలు, కాఫీపొడి, నూనె, ఎండుమిర్చి, చింతపండు వ్యాపారస్తులకు దినదినాభివృద్ధి పొందుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం మంచిది.

**కర్కాటకం** : ఉద్యోగ వ్యాపారాల్లో పురోభివృద్ధి సాధిస్తారు. విధినిర్వణలో దొర్లిన తప్పిదాల వల్ల పత్రికా సంస్థలలో వారికి మనస్థిమితం అంతగా ఉండదు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ వ్యాపారస్తులకు సంతృప్తి కానరాగలదు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి.

**సింహం** : కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరాలెదుర్కోవలసి వస్తుంది. సంగీత కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటంతో నిరుత్సాహం చెందుతారు. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. తలపెట్టిన పనులు ఎంతకీ పూర్తికాక విసుగు కలిగిస్తాయి. ఆలయాలను సందర్శిస్తారు.

**కన్య** : ఒక స్థిరాస్తిని అమర్చుకోవాలనే కోరిక స్ఫురిస్తుంది. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచండి. ఆదాయ వ్యయాల్లో ఏకాగ్రత అవసరం. కుటుంబ, సొంత ఖర్చులు అధికంగా ఉంటాయి. కొబ్బరి, పండ్లు, పూలు, కూరగాయల వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్య విషయంలో మెళకువ అవసరం.

**తుల** : వృత్తిపరమైన చికాకులను అధిగమిస్తారు. శకునాల ప్రభావం వల్ల కొన్ని వ్యవహారాలు, పనులు వాయిదా వేసుకుంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది.

**వృశ్చికం** : బ్యాంకు వ్యవహారాలలోనూ, ప్రయాణాలలోను వస్తువుల పట్ల మెళకువ అవసరం. స్త్రీలకు పనివారలతో చికాకులను ఎదు ర్కుంటారు. చిన్నతరహా పరిశ్రమలలో వారికి అభివృద్ధి కానవస్తుంది.

**ధనుస్సు** : స్త్రీలు పరిచయం లేని వ్యక్తులను దూరంగా ఉంచడం మంచిది. పెద్దల ఆరోగ్యం మెరుగు పడుతుంది.

**మకరం** : బంధువులతో తెగిపోయిన సంబంధాలు తిరిగి బల పడుతాయి. విద్యార్థులకు నూతన పరిచయాలు ఏర్పడుతాయి. ఉపాధ్యా యులతో విద్యార్థులు ఏకీభవించ లేకపోతారు. చేపట్టిన పనులు కొంత ముందు వెనుకలుగానైనా పూర్తి చేస్తారు.

**కుంభం** : వస్త్రాలు, ఆభరణాలు, విలువైన వస్తువులు అమర్చకోవాలనే స్త్రీల కోరిక నెరవేరుతుంది. మీ లక్ష్య సాధనకు నిరంతర కృషి అవసరం. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**మీనం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. బంధువుల రాక వల్ల గృహంలో కొత్త ఉత్సాహం, సందడి చోటు చేసుకుంటుంది. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.



# దేవుని స్వభావం ఏమిటి?

సంకీర్తన

పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే.. సాధువులను అంటే సత్పురుషులను రక్షించడం కోసం.. ఆ విధంగా ధర్మసంస్థాపన చేయడం కోసం నేను ప్రతి యుగంలో ఆవిర్భవిస్తాను. అని భగవానుడు తన అవతార ప్రయోజనాన్ని, స్వభావాన్ని చెప్పుకున్నాడు.

మనం చేసే కర్మలను బట్టి భగవానుడు మనల్ని అనుగ్రహిస్తాడు. నిగ్రహిస్తాడు. సాక్షీభూతుడవుతాడు. తన భక్తులపై ఇలా ప్రేమాభిమానాలను ప్రదర్శిస్తాడు. 'ఉదారా స్సర్వ ఏవైతే జానీత్వాత్మైవ వేమతం' నా నుంచి పురుషార్థములు ప్రార్థించి, పొందువారు ఉదారులు. తన నుంచి తీసుకొను వారు ఆయనకు సర్వమును ఇచ్చే వారేనట! ఆశ్రీతులు కోరిన ఫలాన్ని వ్వడమే మతం - జ్ఞాని ఆయిన భక్తుడు తనకు ఆత్మ వంటి వాడట.

ఉపనిషత్తుల్లో ఈ విషయం ఉన్నట్లు లేదే. అంటే, ఉపనిషత్తులలో ఉన్నా, లేకున్నా నాకు లోటు లేదు. ఇది పూర్వమైన సిద్ధాంతం అని అంటాడు. ఇది భగవంతుని ఔదార్యానికి పరాకాష్ఠ, అయితే ఆయనకు మనం ఏం ఇవ్వగలం?

భగవంతుడు అవాప్త సమస్త కాముడు. ఆయనకు లేనిది లేదు. అన్ని కోరికలు తీరిన వాడు. నా సంకల్పం చేతనే నేను అన్నీ సృష్టించుకుంటానంటాడు. ఆయన సౌశీల్యమే భక్తులకు శ్రీరామరక్ష. ఈ విషయమే రామనుజ గీతాభాష్యంలో ఇలా వివరించారు.

'దేవతిర్యక్కుమనుష్య' స్థావరాత్మకంగా ఉన్న ప్రాణుల్లో జాతిని బట్టి, ఆకారాన్ని బట్టి, స్వభావాన్ని బట్టి, జ్ఞానాన్ని బట్టి హెచ్చుతగ్గులున్నా భక్తుల పట్ల, భగవానుడు ఈ తారతమ్యాలను పాటించడు. అందరూ ఆయనకు సమానులే. భక్తుల ప్రేమను, ఆర్తిని మాత్రమే చూసి, కర్మానుగుణంగా వారిని ఆదరించడమే భగవంతుని స్వభావం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2564004

## బొట్టవానిపాలెంలో సీసీ రహదారికి శంకుస్థాపన



పరవాడ: మండలము రావాడ పంచాయతీ శివారు బొట్టవానిపాలెం గ్రామం లో శుక్రవారము సిసిరోడ్డుకు శంకుస్దాపన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లాతెలుగు యువతఅర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నా హజరైఅయన చేతులుమీదగా సిసిరోడ్డుకు శంకుస్దాపన చేసారు.అనంతరము అయన మాట్లడుతూఎమ్ జిఎన్ అర్ జియస్ నిదులు ఈ సి.సి రోడ్డు 10 లక్ష లు మంజూరు అయ్యాయిఅని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి తెలుగుదేశముపార్టితోనే సాద్యము అవుతుందని ఈసందర్భంగా అయన అన్నారు. ఈకార్యక్రమంలో కావలి రామస్వామి నాయుడు,నంబారి అప్పలరాజు,మొల్లి సన్యాసిరావు,సారిపల్లి కారోడు,మొల్లి అరుణ ,జోగా అప్పారావు, సారిపల్లి నాయుడు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటి పెందుర్తి ఇన్‌ఛార్జిగా హరీష్



పరవాడ:మండలకేంద్రమైనపరవాడలో గల వైసిపి సినియర్ నాయకులు పైలహరేష్ కు అగ్రిగోల్డ్ బాధితుల బాసటకమిటి పెందుర్తినియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియముతులైనారు. వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుపెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నపురెడ్డి అదీప్ రాజ్ అద్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా పైల హరీష్ ను నియమించారు. ఇకపై అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలిచి వారి యొక్క సమస్యలపై పోరాడాలని వైయస్ జగన్ ఆదేశించారు.అగ్రిగోల్డ్ బాధితులుకున్యాయం జరిగేవరుకు ఎల్లప్పుడు వారిశ్రేయస్సు కోరుకు పాటుపడుతాను ఈసందర్భంగా హరేష్ అన్నారు. నాపై ఎంతోనమ్మకముతో ఈపదవి అప్పజప్పి నందుకుగానూ వైసిపిఅదినేత జగన్ మెహన్ రెడ్డికి,వైసిపి పెందుర్తిఇనచార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### 12 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్‌లు

కొయ్యూరు : స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం అమల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన మండలానికి చెందిన 12 మంది పంచాయతీ కార్యదర్శులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గత 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పంచాయతీల్లో పారిశుద్య పరిరక్షణకు స్వచ్ఛ సంక్రాంతి పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమ నిర్వహణపై నిత్యం టెలీకాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. మండలంలో గదబపాలెం, ఎం.భీమవరం, బూద రాళ్ల, కొమ్మిక, చింతలపూడి, బట్టపణుకుల, ఎం.మాకవరం, యు.చీడిపాలెం, రేవళ్లు, ఆర్.కొత్తూరు, మర్రివాడ, మంప పంచాయతీల పరిధిలో పలు గ్రామాల్లో చెత్త కుప్పలు తొలగించడంలో కార్యదర్శులు నిర్లక్ష్యం ప్రదర్శించినట్టుగా ఉన్నతాధికారులు గుర్తించి షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

## వైఎస్ఆర్ సీపీ గెలిచి జగన్ సీఎం కావడం ఖాయం

- జగన్ వెంటే జనం జనం వెంటే జగన్
- వైసీసీ సమన్వయకర్త యు.వి.రమణమూర్తిరాజు
- కన్నబాబుకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



అచ్యుతాపురం :వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ విజయం సాధించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయమని యలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త యు వి రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. శుక్రవారం మండలంలో హరిపాలెం గ్రామంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ఆయన మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ (తేజ) తో కలిసి ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల పతకాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేసారు. కన్నబాబుకు మహిళలు అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ హారతులిచ్చారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అదికారంలోకి రాగానే రైతులకు పెట్టుబడులు కోసం ఏటా ముందుగానే రూ 12 ,500 అందజేస్తామన్నారు .పింఛన్ సొమ్మును రెండింతలు చేయడం, పేద విద్యార్థులకు ఉన్నత విద్య వంటి పతకాలతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉంటారన్నారు .ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు ,మండల పార్టీ అధ్యక్షులు మారిశెట్టి సూర్యనారాయణ ,మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు , నర్మాల కుమార్ ,ద్వారపురెడ్డి బాబ్జి ,పిన్నంరాజు వాసు , దేశంశెట్టి శంకర్ ,వడిశల శ్రీనివాసురావు ,గండిబోయిన వెంకట్,వాసుపల్లి శ్రీనివాసురావు ,పోలవరపు పారునాయుడు ,బలిరెడ్డి శ్రీను అదిక సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నక్కవానిపాలెంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రమేష్‌నాయుడు

సబ్బవరం : నక్కవానిపాలెం గ్రామంలో 60మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మథర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని నక్కవానిపాలెం గ్రామంలో శుక్రవారం 60మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీవో రమేష్‌నాయుడు, రిజిస్ట్రార్ నిరంజన్‌కుమార్ పాల్గొని వారి చేతులు మీదుగా 60మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మథర్ ఛారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలను కొనియాడారు.

నిరుపేదలకు సేవ చేయడం ఏ జన్మలో చేసుకున్న పూర్వజన్మ సుకృతమని ట్రస్టు అధ్యక్షుని కొనియాడారు. ఇలాంటి సేవలు చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ప్రతి మనిషి సంపాదించిన దాంట్లో ఎంతోకొంత కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబూరావు, చైతన్య శ్రీనివాసరావు, నాగరాజు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణతో...అధిక ఆదాయం తథ్యం: ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం: వృత్తి పనివారలను ప్రోత్సహించేందుకు , తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందేందుకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు మంజూరు చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మూడవ విడత ఆదరణ పథకం కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరగుతున్నాదన్నారు. ప్రతి కుటుంబం 10వేల రూపాయల ఆదాయం సంపాదించేందుకు పారదర్శకంగా, కులాలకు అతీతంగా అర్హులైన అందరికి 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందిస్తున్నామని తెలిపారు. 2,500 మంది ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారని 10 శాతం అబ్ధిదారుల వాటా కట్టిన ప్రతివారికీ పథకం మంజూరు అవుతుందన్నారు. సాధికారిక సర్వేలో పేర్లు నమోదు కాని వారికి ప్రత్యేకంగా మున్సిపల్,మండల కేంద్రాల్లో కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అబ్ధిదారుల జాబితాను కూడా ప్రదదర్శించాలని తెలిపారు. ఆర్‌డిఓ జె.వి.మురళీ మాట్లాడుతూ విభజన అశాస్త్రీయంగా జరగటం వల్ల 16వేల500 కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఎన్నో ప్రయాసలుకోర్చి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నాదని అన్నారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొద్దుల నర్శింగరావు మాట్లాడుతూ మంజూరైన పనిముట్టు ఎవరికీ అమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కనకల మురళీమోహన్, మున్సిపల్ కమిషనర్ టిజవేణుగోపాల్ జెడ్పీటిసి సభ్యులు టి.రమణ మండల అధ్యక్షులు కెంగువ ధనలక్ష్మి, ఎంపిపి కె.ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సైలాడ త్రినాధరావు, తహసిల్దారు టి.గోవింద, ఎంపిడిఓ ఎం.శ్రీరామ్మూర్తి తదితరులుపాల్గొన్నారు. అనంతరం వివిధ కార్పరేషన్లు ద్వారా మంజూరైన 33 లక్షల 60 వేల రూపాయల విలువైన పనిముట్లను అందించారు. ఒక్కొక్క ఆటో రెండు లక్షల రూపాయల విలువగలవి ఆరు ఆటోలను, 40 లక్షల విలువగల ఐఎస్‌బి యూనిట్లను 20 మందికి, ఎస్సీకార్పరేషన్ ద్వారా 3.12 కోట్ల రూపాలయ ఆర్థిక సాయం 161 మందికి అందించారు.

## మండల తూర్పు కాపు సంఘం తాత్కాలిక అధ్యక్షునిగా రేసిపూడి రమణ



సబ్బవరం : సబ్బవరం మండల తూర్పు కాపు సంఘం తాత్కాలిక అధ్యక్షునిగా ఇరువాడ పంచాయితీ గణపతి పురం గ్రామానికి చెందిన రేషిపూడి రమణను కాపు నాయకులు ఎన్నుకున్నారు. కాపు సంఘం అధ్యక్షునిగా వున్న మోపాడ గంగరాజు ఇటీవల మృతి చెందగా ఈయనను తాత్కాలిక అధ్యక్షునిగా శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి నియమించారు. ఈ నియామక సమావేశంలో బొండా సత్యారావు, జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు గవర అప్పారావు, దాసరి వెంకటరమణ, ఆకుల గణేష్, బలిరెడ్డి అప్పారావు, పొట్నూరి అప్పారావు, గవర సత్యన్నారాయణ, కంచిపాటు రాంబాబు, పడాల శ్రీను, పెద్దాడ రమణమ్మ, రాపర్తి బాబూరావు, మండల కాపు నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం కొమ్మాది లో మహాత్మాగాంధీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం. మహాత్మాగాంధీ యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట గుంటూబోయిన సంజీవ్ యాదవ్ వెంకటేష్ టెస్ట్ చైర్మన్ పోతునా నానాజీ మువ్వల శ్యామ్, భాస్కర్, కుమార్, భోగి చిన్న ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దండనలపై ఉక్కుపాదం మోపండి

### ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం

విశాఖపట్నం : ఇటీవల రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రతీ రోజు ఏదో ఒక చోట బాలలపై శారీరక, మానసిక చిత్ర వదలకు పాల్పడుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వం, పోలీసులు ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గొండు శీతారాం మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, పుంగనూరు, రామ్‌నగర్ కాలనీలోని చైతన్య భారతి అప్పర్‌ప్రైమరీ పాఠశాలలో మూడోతరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు తరగతులకు ఆలస్యంగా వచ్చారన్న కారణంగా అర్ధనగ్నంగా నిలబెట్టి యాజమాన్యం బాలల మానసిక స్థైర్యం పై కోలుకోలేని దెబ్బ కొట్టడం, బాలల హక్కుల పరిరక్షణకు విఘాతమేనన్నారు. తమ సిఆర్‌పిఎఫ్ చిత్తూరు నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు పాఠశాలను సందర్శించినప్పుడు బాలలు బయటకు చెప్పుకోలేని నగ్నసత్యాలు కన్నీటి పర్యంతంతో చెప్పడం విచారకరమన్నారు. ఫోరం సభ్యులు జిల్లా కలెక్టర్‌ను, పోలీస్, ఎస్‌పిని కలిసి వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయమని డిమాండ్‌తో పాటు పాఠశాల గుర్తింపును రద్దు నిర్ణయం తక్షణమే అమలులోకి రావాలని కోరినట్లు గొండు శీతారాం చెప్పారు.

### 8వ విడత భూపంపిణీకి సన్నాహాలు

రోలుగుంట : మండలంలో 8వ విడత భూపంపిణికి రెవెన్యూ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జనవరిలో జరిగే భూపంపిణికి సంబంధించి మండలంలో దరఖాస్తులు వచ్చాయి.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

## టి.వెంకుపాలెం రైతులకు న్యాయం చేయాలి

### ముఖ్యమంత్రికి జనసేన విజ్ఞప్తి



అనకాపల్లి : అనకాపల్లి మండలం సంపతిపురం శివారు టి. వెంకుపాలెం గ్రామ రైతులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబనాయుడ్ని కోరింది. శుక్రవారం అనకాపల్లి నియోజకవర్గం కొణతాల సీతారాం కలిసారు. ఈ సందర్భంగా విజ్ఞపన పత్రం అందజేసారు. అనకాపల్లి పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల సుమారు 100 ఎకరాల భూమిలో ఉద్యానవన పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించి భూసేకరణ చేపట్టిందని అందులో భాగంగా రైతులకు అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం చేయాలని కోరారు. 167 మంది లబ్ధిదారుల జాబితా తయారు చేసి తొలుత ఎకరాకు 10 లక్షల పరిహారం ఇస్తామన్న అధికారులు తర్వాత దాన్ని 6 లక్షలకు కుదించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే పీలా గోవిందు, సంపతిపురం మాజీ సర్పంచ్ నంబారు శ్రీనుతో కుమ్మక్కై శ్రీను కుటుంబీకులను నకిలీ లబ్ధిదారులుగా సృష్టించి సుమారు 25 ఎకరాల భూమిపై వచ్చే పరిహారం కాజేయడానికి పన్నాగం పన్నారు. దీనిని గుర్తించిన జనసేన పార్టీ ఆందోళనలు నిర్వహించగా ఆ వ్యవహారానికి తాత్కాలికంగా తెరపడింది. తదనంతర కాలంలో అధికారులు ఒక్క రూపాయి పరిహారం చెల్లించకుండా భూములు తీసుకోవాలని చూస్తే దానిని ఖండిస్తూ జనసేన పార్టీ నకిలీ లబ్ధిదారుల పేర్లు తొలగించి, అసలైన లబ్ధిదారులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో నేటికి 16 రోజులుగా టి. వెంకుపాలెంలో రిలే దీక్షలు చేస్తున్నది.

అయినా అధికారుల నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాము. శ్రీవారు దయతో సాగురైతులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము. అలాగే అనకాపల్లి పరిధిలో 27 వేల మంది అగ్రిగోల్డ్ లో ఖాతాదారులుగా ఉండగా సంస్థ దివాళా తీయడంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అలాగే 11 మంది బాధితులు చనిపోగా వారిలో కేవలం ఇద్దరికి మాత్రమే డబ్బులు అందాయి. అందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాము. ఇదిలావుండగా అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు కొన్ని విషయాల్లో దురాగతాలకు దిగుతున్నారు. వాటిలో ముఖ్యంగా అనకాపల్లి పట్టణంలో రింగురోడ్డు కొణతాల వారి వీధిలో సర్వే నెంబరు 497 లో గల 16 సెంట్ల భూమిని ఒక వ్యక్తి ఆక్రమించి దానిని సర్వే నెంబరు 498 గా చిత్రీకరించగా జనసేన ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడంతో అధి,కారులు స్పందించి దానిని ప్రభుత్వ భూమిగా తెలియజేస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. అది జరిగిన కొద్ది రోజులకే సదరు ఆక్రమణ దారుడు ఎమ్మెల్యే అండతో బోర్డు తొలగించి ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. దీనిపై కూడా తమరు దృష్టి సారించి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని కోరుతున్నాము.

అలాగే అనకాపల్లి రైల్వే స్టేషన్లో శ్రీ నూకాంబిక అమ్మవారి విగ్రహాన్ని ఎలివేషన్లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు రాగా ఎమ్మెల్యే పీలా గోవిందు అనవసర రాద్ధాంతం చేసి దానికి రాజకీయ రంగు పులిమి దీనిలో ఎంపీ అవంతి శ్రీనివాసరావును కూడా జతచేర్చి విగ్రహ నిర్మాణం జరగకుండా అడ్డుకుని ఉత్తరాంధ్ర భక్తుల మనోభావాలు దెబ్బతీశారు.

ఈ తరుణంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు సజావుగా జరిగేలా తమరు చొరవ చూపాలని కోరుతున్నాము. ఇకపోతే నేడు అనకాపల్లిలో తమ పర్యటనను సాకుగా చూపి దశాబ్దాల కాలంగా ఎన్టీఆర్ స్టేడియం ( తమరి బహిరంగ సభాస్థలి) పరిసరాల్లో పేదలు ఉపాధి కోసం ఏర్పాటు చేసుకుని, జివిఎంసి కి పన్నులు కూడా చెల్లిస్తున్నా షెడ్లను తొలగించి ఎమ్మెల్యే దుర్మార్గానికి దిగారు. శ్రీవారు పై విషయాలను సహృదయతతో పరిశీలించి తక్షణమే న్యాయం చేయాలని జనసేన పార్టీ తరుపున సీతారాం ముఖ్యమంత్రిని కోరారు. అలాగే జాయింట్ కలెక్టర్ సృజానకు కూడా వినతిపత్రాన్ని అందజేసి న్యాయం చేయాలని సీతారాం కోరారు.

## 30న సుపథ ప్రతిభా పరీక్షలు

విజయనగరం: సుపథ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు అయ్య కోనేరు ఉత్తరగట్టు వద్ద గల విజ్ఞానభారతి పాఠశాలలో ప్రాధమిక, ఉన్నత పాఠశాల బాలబాలికలకు శ్లోక పఠనం, నీతి శతక పద్యాలు, వ్యాసరచన, క్విజ్, దేశభక్తి గేయాలు మొదలగు అంశాలపై పోటీలు జిల్లాస్థాయిలో నిర్వహించబడతాయని, బహుమతి ప్రదానం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని సుపథ రూపకర్త యువిఎన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం 9866774878 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

2019 డైరీలు, క్యాలెండర్లు
హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్
కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

### టెండర్ నోటీస్

ది. 03.01.2019వ తేదీ గురువారం మధ్యాహ్నం 1.00 గంట వరకు తూర్పుగోదావరి జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయితీ నిధులతో చేయు ఈ దిగువ పనులకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని పంచాయితీ రిజిష్టర్ కాంట్రాక్టర్ నుండి సీలు వేసిన టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన కాంట్రాక్టర్ల సమక్షంలో టెండర్లు తెరవడును. సకాలంలో రాని టెండర్ డిపాంజిట్టు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పని వేళలలో తెలుసుకొనవచ్చును.

పనులు వివరాలు

1. కంసాలి మామిడి వద్ద అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి మోసుగంటి మరిడియ్య ఇంటి వరకు గ్రావెల్ రోడ్డు రూ. 2,00,000.
2. ధరావత్తు 5 శాతం చెల్లించవలెను.

పంచాయితీ కార్యదర్శి
బోడసకుర్రు గ్రామం
అల్లవరం మండలం

బోడసకుర్రు
27.12.2018

### బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన శ్రీ ముప్పడినానాజీ S/o. గణపతిరావు యొక్క సంతకం చేసిన రెండు చెక్కుబుక్కులు 16/12/2018న రాజాం అంబేద్కర్ బొమ్మ నుండి డోలపేట వెళుతున్న మధ్యదారిలో పడిపోయినవి. వివరములు 825903 నుండి 825915 మరియు 833776 నుండి 833795 ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలుపగలరు.

R.E.CH.JAYADEV
Advocate,
Rajam
Cell No : 9441116135,
9441708141

# తెలుగునాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



విశాఖపట్నం: తెలుగునాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం వార్షిక క్యాలెండర్‌ను వైద్య ఆరోగ్యశాఖామాత్యులు కిడారి శ్రావన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అందరికి క్రిస్మస్, నూనత సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి గారికి వివిధ ఉద్యోగ సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చల్లా చంద్రశేఖర్, జోనల్ ప్రెసిడెంట్ బి. శ్రీనివాసాచార్యులు, జోనల్ ట్రెజరర్ బి. శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. సూరిఅప్పారావు, విశాఖ జిల్లా ప్రెసిడెంట్ నాగేష్ పట్నాయక్, జిల్లా కార్యదర్శి ఎ.జె. సత్యనారాయణ, జోనల్ జాయింట్ సెక్రటరీ డి. పార్వతీశం పాల్గొన్నారు.

# పోరుబందర్ విండ్ విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన జడ్పిటీసీలు బృందం



పరవాడ: గుజరాత్ రాష్ట్రానికి అదర్శంగా నిలుస్తున్న పోరుబందర్ విండ్ విద్యుత్ కేంద్రము అధికార్లును శుక్రవారము విశాఖజిల్లా జడ్పిటిసీలు బృందము సమావేశం అయ్యారు. గుజరాత్ రాష్ట్రపరిధిలా గల అన్ని ప్రాంతాలలో విండ్ విద్యుత్ కేంద్రాలును ఎర్పాటుచేసి సుమారు నాలుగువేల ఎనిమిది వందల మేగావాట్లు విద్యుత్ సరఫరా చేస్తుంది. విండ్ విద్యుత్ సోలార్ విద్యుత్‌పై గుజరాత్ ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంతము ఎక్కువుగా వుందని దానికి విండ్ విద్యుత్ ఎర్పాటుచేస్తే బాగుంటుందని ఈ విషయము ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్తామని విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ లాలంభవాని బాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఇఒ శ్రీనువాసురావు, పరవాడ జిల్లాప్రాదేశిక సభ్యులు పైలజగన్నాదరావు, దాడివరలక్ష్మి తథితర్లు పోల్గోన్నారు.

# బిహెచ్ ఎంపిఎ సర్వసభ్య సమావేశం



ప్రత్తిపాడు: తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు స్థానిక లైన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్ నందు బి హెచ్ ఎంపిఎ సర్వసభ్య సమావేశం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు అందె.చిట్టికొండ గౌరవ సలహాదారులు తిరుమల. సత్యానందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిహెచ్ ఎంపిఎ రాష్ట్ర అధ్యక్షుడు కరెళ్ళ.గణపతి రావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ మరియు హోమ్ నర్సింగ్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని అదేవిధంగా గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యము మాత్రమే చేయవలెనని తదుపరి వైద్యము కొరకు తమకు దగ్గరలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ కు పంపించవలెనని సూచించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ మండలాల గ్రామీణ వైద్య సభ్యులు సుమారు 60 మంది గౌరవ అధ్యక్ష, సలహాదారులు అందె.చిట్టి కొండ తిరుమల సత్యానందం ఆధ్వర్యంలో బి హెచ్ ఎంపిఎ సభ్యత్వం తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో బిహెచ్ ఎంపిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు,రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాడి.ఈశ్వరరావు, కోశాధికారి యండపల్లి. నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు ఇంధన.వీర్రాజు, కార్యదర్శి వజ్రపు.వినోద్ కుమార్, శ్రీపతి. రామకృష్ణ, ఇసరపు.శివబాబు, జి.ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు గాడేపల్లి.వెంకట్రావు ఆద్వర్యంలో వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి. జగన్నాధరావు, దేవస్థానం పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

## బడి బస్సులు రద్దు చేయటం దారుణం - ఏఐఎస్ఎఫ్

యలమంచిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యాటన సందర్భంగా విధ్యార్ధులకు ప్రత్యేకంగా కేటాయించిన బడి బస్సులు సైతం ఈ రోజు రద్దు చేయటం దారుణమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వై. అప్పలరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక వైపు ప్రభుత్వం విధ్యార్ధులకు చదువుకు సంబంధించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పి, మరోవైపు మంత్రులు, అధికారులు జిల్లా పర్యాటనలు సందర్భంగా విధ్యార్ధులకు ప్రత్యేకంగా కేటాయించిన బడి బస్సులు సైతం రద్దు చేయటం దారుణమని మండి పడ్డారు. ఇప్పటికైన ప్రభుత్వ యంత్రాంగం విధ్యార్ధుల ప్రయాణ దూరాన్ని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.

## రెవెన్యూ క్రీడలలో పెద్దాపురం విజయకేతనం

పెద్దాపురం: జిల్లా కేంద్రం కాకినాడలో నిర్వహిస్తున్న జిల్లా రెవెన్యూ క్రీడలలో పెద్దాపురం డివిజన్ ఉద్యోగులు క్రికెట్ పోటీలలో విజయకేతనం ఎగురవేశారు. గురువారం జరిగిన క్రికెట్ ఫైనెల్ పోటీలలో అమలాపురం డివిజన్‌పై పెద్దాపురం డివిజన్ విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆర్డీఓ వసంతరాయుడు, తహశీల్దారు బాలసుబ్రమణ్యం, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణారావు విజేతలను అభినందించారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



భీమునిపట్నం: తగరపువలస ఆంధ్రాబ్యాంక్ ప్రక్కన జనసేన నియోజకవర్గ నూతన పార్టీ కార్యాలయంను జనసేన పార్టీరాష్ట్ర కో ఆర్డినేటర్ పార్ధసారథి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఇంతవరకు జనసేన పార్టీ నాయకులు అలీవర్రాయ్ ఎన్నో అభివృద్ధి పనులు చేసారనీ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడిని ఎన్నుకుంటే అభివృద్ధి పనులు త్వరగా జరుగుతాయనీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అలీవర్ రాయ్, నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్‌కు శిక్షణా తరగతులు

భీమునిపట్నం: స్థానిక పి.ఎన్.ఎం హైస్కూల్ లో ఎ.పి పోలీస్ శాఖ ఎస్.పి.సి ( స్టూడెంట్ పోలీస్ కేడెట్) వారిచే విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణాతరగతులు నిర్వహించారు. రహదారి భద్రత, సామాజిక దుశ్చర్యలపై వ్యతిరేకంగా పోరాటం, పోలీసులు నేరనివారణ మరియు నియంత్రణ, సానుభూతి తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతీ నెల జరుగుతుందనీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్రావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృత్యువాత పడుతున్న తాబేళ్ళు



భీమునిపట్నం: గత కొద్ది రోజులుగా ఆలీవ్ రిడ్లే తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. స్థానిక లైట్ హౌస్ దగ్గర శుక్రవారం ఉదయం మృత ఆలివ్ రిడ్లే తాబేలు సముద్రం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. ఈ తాబేళ్లు ఏవిధంగా మృత్యువాత పడుతున్నాయో తెలియడం లేదంటూ స్థానికులు అంటున్నారు.

# అభివృద్ధికి నోచుకోని దొరగుడ



అరకు : మండలంలో గల మాడగడ పంచాయతీ దొరగుడ గ్రామంలో నేటికి గ్రామంలో కనీస సౌకర్యాలు మంచినీరు రోడ్లు వసతులు లేక గిరిజనులు అల్లాడుతున్న ప్రభుత్వం పట్టించకుండా కాలయాపన చేస్తుంది అని శెట్టి అన్నారు. అలగే వయసు మల్లిన వారికి వృధా పెన్షన్ ఉపాధిహామీ బకాయి కూలి అలగే గిరిజన డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ డబ్బులు నేటికి వెలుగు సిబ్బంది చెల్లించలేదని శుక్రవారం నాడు ఆయన పర్యటన సంధర్బంగా తెలిపారు.

# లవ్ బాక్సుల ద్వారా 'ప్రేమ'తత్వం చాటడమే లక్ష్యం



కాకినాడ : ప్రేమతత్వాన్ని చాటడమే లక్ష్యంగా లవ్ బాక్స్‌లు పంపిణీ చేస్తున్నట్లు అంకిత్ రెడ్డి పేర్కొన్నారు.క్రిస్మస్ నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రత్యేకంగా తయారు చేసిన లవ్ బాక్స్‌లను అనాథ, పేద విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు.కాకినాడ గ్రామీణ మండలం పెనమర్తి లోగల స్టీఫెన్ మెమోరియల్ అనాథ శరణాలయంలో లవ్ బాక్స్‌ల పంపిణీ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంకిత్ మాట్లాడుతూ అనాథ పిల్లలను చిరునవ్వుతో చూడాలనే ఈ బాక్సులలో నెలకు సరిపడే కాస్మోటిక్,ఆట వస్తువులు,జామెంట్రీ బాక్స్ పెన్ను ,స్కేలు వంటి స్టేషనరీలను ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యశించి సేవా ధృక్పదాన్ని అలవరచుకొని తోటివారికి సహాయపడాలన్నారు.దేశ భవిష్యత్ బాలలపైనే ఉందన్నారు. యువత చెడు మార్గం వైపు వెళ్ళకుండా సామాజిక సేవవైపు నడవాలన్నారు. అనంతరం బిషప్ జ్యోతికుమార్ మాట్లాడుతూ తన 1993లోతండ్రి రెడ్డి స్టీఫెన్ పేరున చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.మొదటిలో నలుగురు పిల్లతో ఈ ఫౌడేషన్ ప్రారంభించినట్లు తెలిపారు.ఈవిధంగా తమ సేవ అంచెలంచెలుగా ప్రాంభమై నేడు సుమారు 500ల మంది పేద,అనాథ పిల్లిలు విద్యనభ్యసిస్తున్నారన్నారు. తమ దగ్గర విద్యనభ్యసించిన విద్యార్థులు వైద్యులుగా, ఇంజనీరులు, ఉపాద్యాయులుగా ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు.

తల్లి దండ్రులు పిల్లలను క్రమ శిక్షణతో పెంచితే వారు పెద్ద వారైన తరువాత ఉన్నతమైన ఆశయాలతో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. తన కుమారుడు పేద పిల్లకు సహయపడాలి అనే తపనతో తాను దాచుకున్న డబ్బులు, స్నేహితుల ద్వారా సమకూర్చిన సొమ్ముతో ఈవిధమైన సేవాకార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రిబ్కా స్టీవ్,డా.శాంతి జ్యోతి కుమార్, రూపస్ కుమార్,అనూషా రూపస్, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పిఎసిఎస్‌ల నిరవదిక సమ్మె



యలమంచిలి: ప్రధామిక వ్యవసాయ పరిపతి సంఘాల సిబ్బంది తమ సమస్యలు పరిష్కరం కోరుతూ చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎపి సహాకార సొసైటీల యూనియన్ నాయకులు భుషణం మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా తమ సమస్యలను ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏలాంటి సమస్య పరిష్కారంకు నోచుకొలేదని వీరు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో తమ పోరాటం ఉధృతం చేస్తామని వీరు హెచ్చరించారు.

అలాగే ప్రభుత్వం ముందు 8 డిమాండ్స్‌ను ఉంచామన్నారు. వీటిలో జీతాలు పెంపు, డిసిసిబిలో సినీయార్టిని బట్టి 5 కేటగిరి పోస్టులను భర్తీ, రైతులకు 6 శాతం వడ్డీపై రుణాలు మంజూరు చేయడం తదితర డిమాండ్స్ ఉంచామన్నారు. అయితే ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఏలాంటి పరిష్కారం కోసం పిలుపు రాలేదని యూనియన్ నాయకులు వాపోతున్నారు. ఈ సమ్మెలో శివరామకృష్ణ, ఎస్. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆధరణ పథకం అమలు



పెద్దాపురం: దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారందరికీ రూ. 50 వేలు ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శుక్రవారం పెద్దాపురం హెూంమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పేదరికంపై గెలుపు 3వ విడత కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 నాటికి ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందచేస్తామని అన్నారు. ఈ నియోజకవర్గంలో 1652 మందికి 10 కోట్ల 96 లక్షల యూనిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో జిల్లా మొదటిస్థానంలో ఉందని, రాష్ట్రంలో 53 లక్షల జనాభ కలిగిన జిల్లాలో ప్రభుత్వ పథకాలు చినరాజప్ప కృషి, పట్టుదల, చొరవతో అమలు జరగడం గర్వించదగినదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సూరిబాబురాజు, జడ్‌పిటిసి శినాగరాజు, ఎంపిపి గుడాల రమేష్, అత్మ చైర్మన్ రాంబాబు, బిసి కార్పొరేషన్ ఇడి జ్యోతి, జిల్లా సమాచార శాఖ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జీ.వి.ఎం.సి. 4వ వార్డులో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో చేరిక



భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గం జీ.వి.ఎం.సి .4.వ వార్డు గాయత్రి నగర్ లో ఎం. అప్పలరాజు ఆధ్వర్యంలో రావాలిజగన్ కావాలిజగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల 4.వ వార్డు అధ్యక్షులు గాదె రోసిరెడ్డి సమక్షంలో వెంకటసాయి దుర్గ మహిళ సంఘం మహిళలు సుమారు 100.మంది వై.సి.పి. కండువా వేసుకొని పార్టీ లో జాయిన్ అయ్యారు. విజయనిర్మల మాట్లాడుతూ రానున్నది రాజన్నరాజ్యం కాబట్టి జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు తో మన కష్టాలు తీరుతాయని అన్నారు. మీకు ఎలాంటి సహాయం కావాలన్నా మీకు తోడుగా వై.ఎస్.ఆర్.పార్టీ ఉంటుందని. నేను కూడా మీరు ఏ టైమ్‌లో వచ్చిన మీ సమస్యలు తీర్చడానికి తగిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. భీమిలి నియోజకవర్గం వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ బూత్ కన్వీనర్ రాజ్ కుమార్,జిల్లా కార్యదర్శి శివశంకర్ రెడ్డి,గుమ్మడి మధు, బోయి. సూరి రెడ్డి, ఎస్.సి.సెల్.నియోజక వర్గ అద్యక్షులు సియాద్రి కనకరాజు జె.ఎస్.రెడ్డి,ఎం.జగదీశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## ఇదం జగత్ రివ్యూ



'మళ్లీ రావా'తో కాస్త ఫామ్ లోకి వచ్చినట్టు కనిపించాడు సుమంత్. ఆ విజయంతో తనకు అవకాశాలూ పెరిగాయి. ఈనెలలోనే 'సుబ్రహ్మణ్యపురం' విడుదలైంది. ఇప్పుడు 'ఇదం జగత్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తన సినిమాలు వరుసగా వస్తున్నా కథలలో వైవిధ్యం చూపించడానికే ప్రయత్నిస్తున్నాడు. ఈసారి థ్రిల్లర్ కథని ఎంచుకున్నాడు. మరి ఈ సినిమా ఎలా ఉంది? ఇందులో సుమంత్ ఏ మేరకు కొత్తగా కనిపించాడు?

కథేంటంటే: నిశిత్ (సుమంత్) ఉద్యోగం లేక ఖాళీగా ఉంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించవు. చివరికి ఫ్రీ లాన్స్ రిపోర్టర్‌గా తనకు తానే ఓ పని వెదుక్కుంటాడు. రాత్రి వేళలో నగరంలో జరిగే ప్రమాదాల్ని కెమెరాతో రికార్డ్ చేసి, ఛానళ్లకు అమ్ముకుని జీవనోపాధి పొందుతుంటాడు. ఆ క్రమంలో మహతి (అంజుకురియన్) పరిచయం అవుతుంది. తానెవరో, ఏం చేస్తాడో అన్న విషయాల్ని మహతి దగ్గర దాచి, ఆమెతో స్నేహం చేస్తుంటాడు నిశిత్. ఓసారి రోడ్డుపై జరిగిన ఓ హత్యని తన కెమెరాలో బంధిస్తాడు. ఆ ఫుటేజ్‌తో డబ్బు సంపాదించాలనుకుంటాడు. అయితే.. ఆ ఫుటేజీనే తన జీవితాన్ని మలుపు తిప్పుతుంది. మహతిని తనకు దూరం చేస్తుంది. ఇంతకీ ఆ ఫుటేజ్‌లో ఏముంది? దాని వల్ల ఎవరి జీవితాలు ఏ రకంగా మలుపు తిరిగాయి? అనేదే కథ.

ఎలా ఉందంటే: కథాంశం, కథానాయకుడి పాత్ర చిత్రణ పరంగా చూస్తే... ఈ పాయింట్‌లో వైవిధ్యం కనిపిస్తుంది. కథానాయకుడు రాత్రిపూట.. నగరంలో సంచరించడం, నేరాలూ ఘోరాలను తన కెమెరాలో బంధించడం ఇదంతా కొత్తదనానికి స్కోప్ ఇచ్చింది. అయితే ఆలోచన బాగుంటే సరిపోదు. దాన్ని సరైన రీతిలో ఆచరణలో పెట్టాలి. కథలో వీలైనన్ని ఉత్కంఠ భరితమైన సన్నివేశాల్ని మేళవించాలి. అయితే.. ఆ ప్రయత్నం ఎక్కడా జరిగినట్టు అనిపించదు. కథని ప్రారంభించిన విధానమే ఆసక్తిని రేకెత్తించేలా ఉండదు. టీవీ ఛానళ్లు ఫుటేజీని డబ్బులు పెట్టి కొంటారన్న విషయం కథకు అతికినట్లు అనిపించదు. అందులోనూ... రోడ్డుపై చచ్చిపడి ఉన్న శవం ఫుటేజీకి లక్షలు పోస్తారంటే ఎలా నమ్ముతారు..?

మర్డర్ జరిగిన ఫుటేజీ చుట్టూనే ద్వితీయార్థం మొత్తం నడిపించాడు దర్శకుడు. అందులో ఎలాంటి ఉత్కంఠతకూ తావు లేకుండా చేశాడు. కథానాయకుడు, నాయికల ఘర్షణ కూడా అతకలేదు. హత్యకు సంబంధించిన కీలకమైన ఆధారం నిశిత్ దగ్గరే ఉందని, ప్రతినాయకుడికి తెలిసినా.. క్లైమాక్స్ వరకూ పట్టించుకోడు. చాలా విషయాలు లాజిక్‌కు దూరంగా ఉంటాయి. పతాక సన్నివేశాలు సైతం ఆసక్తికరంగా తీర్చిదిద్దలేకపోయారు. తాను అనుకున్నది నమ్మి అందుకోసం ఏమైనా చేసే పాత్ర కథానాయకుడిది. కనీసం ఆ క్యారెక్టరైజేషన్ అయినా ఎలాంటి గందరగోళం లేకుండా సూటిగా చెప్పాల్సింది. అలా చెప్పడంలో తడబడటంతో ఆ పాత్ర చిత్రణతోనే ముడి పడి ఉన్న కథ, సన్నివేశాలు పట్టు తప్పాయి.

ఎవరెలా చేశారంటే: సుమంత్‌తో సహా ఏ పాత్రధారినీ ఛాలెంజ్ చేసే సన్నివేశం ఈ సినిమాలో ఒక్కటీ రాలేదు. చాలా ఈజీగా చేసేశారంతా. సుమంత్‌కి ఇదో కొత్త తరహా పాత్ర. రెండు రకాల షేడ్స్ పలికించాడు. కథానాయికకు ఇదే తొలి సినిమా. నటనలో ఇంకాస్త పరిణితి కనిపించాయి. శివాజీరాజా, సత్య, ఆదిత్య ఇతర పాత్రల్లో కనిపించారు. వారి వారి పరిధి మేర న్యాయం చేశారు. సాంకేతికంగా ఈ సినిమా అంత ఉన్నతంగా ఏమీ లేదు. పాటలు, నేపథ్య సంగీతం రెండూ అంతంత మాత్రమే. బడ్జెట్ పరిమితులు స్పష్టంగా కనిపించాయి. దర్శకుడు అనుకున్న పాయింట్ బాగుంది. కానీ.. దాన్ని నిలబెట్టే సన్నివేశాలు, సంఘటనలు రాసుకోలేకపోయాడు. కథ, కథనాలు రెండూ నత్తనడక సాగాయి.



## రివ్యూ: బ్లఫ్ మాస్టర్



తమిళంలో విజయవంతమైన చిత్రాలు దాదాపుగా అనువాదాలుగానో లేదంటే రీమేక్‌లగానో తెలుగు ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. ఇప్పుడు అలాంటి చిత్రమే 'బ్లఫ్ మాస్టర్'గా ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తమిళంలో 2014లో విడుదలై విజయవంతమైన 'శతురంగ వేట్టై'కు రీమేక్ ఇది. 'జ్యోతిలక్ష్మి', 'ఘాజీ' తదితర చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్ కథానాయకుడిగా నటించారు. పూరి జగన్నాథ్ శిష్యుడు గోపి గణేష్ దర్శకత్వం వహించారు. విడుదలకి ముందే ట్రైలర్‌తో ప్రేక్షకుల్ని ఆకర్షించిన ఈ చిత్రం ఎలా ఉందో చూద్దాం..

కథేంటంటే: ఉత్తమ్ (సత్యదేవ్) తన మాటలతో ఎవ్వరినైనా బురిడీ కొట్టించగల నేర్పరి. అత్యాశ ఉన్నవాళ్లని సులభంగా మోసం చేసి రూ.కోట్లు కొల్లగొడుతుంటాడు. రకరకాల వేషాలు, పేర్లు మార్చుకుని వందల నేరాలకి పాల్పడిన చరిత్ర అతనిది. మరి ఆ నేరమయ జీవితం ఎంతవరకు సాగింది? అతని జీవితంలోకి అవని (నందితా శ్వేత) ఎలా ప్రవేశించింది? ఆ తర్వాత ఏం జరిగింది? ఇంతకీ అతను నేరాల బాట పట్టడానికి కారణమేమిటి? తదితర విషయాలు తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే: నిజ జీవితాల్లో ఎదురయ్యే సంఘటనలకి అద్దం పడుతూ సాగే కథ ఇది. అత్యాశతో ప్రజలు ఎలా మోసపోతుంటారు? వాళ్లని బురిడీ కొట్టించేందుకు కొంతమంది ఎలాంటి ఎత్తుగడలు వేస్తుంటారో ఈ చిత్రంలో చూపించారు. నేరాల బాట పట్టినవాళ్లకి ఎప్పటికైనా ఇక్కట్లు తప్పవని.. ఆ జీవితం నుంచి బయటికి రావల్సిందే అన్న నీతిని ఈ సినిమా ద్వారా చెప్పారు. ఆరంభం నుంచి చివరివరకు రకరకాల మార్గాల్లో జనాల్ని బురిడీ కొట్టించే ఎపిసోడ్‌లే తెరపై కనిపిస్తుంటాయి. అవన్నీ మనం నిత్యం పత్రికల్లో, టీవీల్లో చూస్తున్న ఉదంతాలను పోలినవే. దాంతో ఏ సన్నివేశం కూడా ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచేలా ఉండదు. పై పెచ్చు కథానాయకుడు చెప్పిందంతా వింటూ జనాలు సులభంగా మోసపోవడం మరీ సినిమాటిక్‌గా అనిపిస్తుంది.

ఎప్పుడైతే కథానాయకుడు చేసే మోసాలు ప్రజలకి తెలుస్తాయో అప్పట్నుంచి కథ మలుపులు తిరగడం మొదలవుతుంది. చట్టానికి చిక్కకుండా నేరాల నుంచి బయటపడినా... కరడుగట్టిన మరో నేరగాడితో కథానాయకుడికి వైరం ఏర్పడంతో అప్పట్నుంచి కథలో ఆసక్తి మొదలవుతుంది. అన్నింటినీ వదులుకుని ప్రశాంతంగా జీవిద్దామని ప్రయత్నించినా... చేసిన తప్పులు మళ్లీ మెడకు చుట్టుకోవడం, దానివల్ల గర్భవతిగా ఉన్న భార్యని కూడా వదిలేయాల్సిన పరిస్థితి రావడం వంటి సన్నివేశాలతో సినిమాలో భావోద్వేగాలకి ఆస్కారం ఏర్పడుతుంది. తన భార్యని, పుట్టబోయే బిడ్డని కథానాయకుడు కాపాడుకుంటాడా? లేదా? అనే ఉత్కంఠ చివరి వరకు కొనసాగుతుంది. అక్కడక్కడా సినిమా ఆకట్టుకున్నా.. చాలావరకు సాదాసీదాగా సాగిపోతుంటుంది. ప్రేక్షకుల్ని ఆసక్తికి గురిచేసే థ్రిల్లింగ్ అంశాలు కానీ, బాగా నవ్వించే సన్నివేశాలు కానీ లేకపోవడంతో సినిమా సింపుల్‌గా సాగిపోతున్న భావన కలుగుతుంది. పతాక సన్నివేశాల్లో సెంటిమెంట్ కూడా పండలేదు. ఎవరెలా చేశారంటే: సత్యదేవ్ తన నటనతో మెప్పించాడు. డైలాగులు చెప్పిన విధానం, జనాల్ని మోసం చేసేందుకు ఆయన వేసిన గెటప్పులు ఆకట్టుకునేలా ఉంటాయి. నందితా శ్వేత అమాయకత్వం, నిజాయతీ కలబోసిన అవని పాత్రలో ఒదిగిపోయింది. ఆమె పాత్ర చెప్పే సంభాషణల్లో మాత్రం సహజత్వం లోపించింది. ఆదిత్య మేనన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తాడు. ప్రథమార్ధంలో చైతన్య క ృష్ణ, పతాక సన్నివేశాల్లో కథానాయికని కాపాడే టెంపర్ వంశీ పాత్రలు ఆకట్టుకుంటాయి. ప ృథ్వీరాజ్, ధన్‌రాజ్, బ్రహ్మాజీ తమ పాత్రల పరిధి మేరకు నవ్విస్తారు. సాంకేతికంగా సినిమా పర్వాలేదనిపిస్తుంది. చాలా సన్నివేశాల్లో మాటలు ఆకట్టుకుంటాయి. పరిమిత వ్యయంతో తీయడంతో నాణ్యత లోపించింది. పాత్రల్ని తీర్చిదిద్దడంలో గోపీ గణేష్ పనితీరు పెద్దగా మెప్పించదు. ప్రతి పాత్రా లాజిక్ లేకుండా అలవోకగా మోసపోతుంటుంది.



## రజనీ వయసు 20 ఏళ్లు తగ్గిపోయింది: వర్మ

### 'ఆయన ఒకేఒక్క సూపర్‌స్టార్'





సూపర్‌స్టార్ రజనీకాంత్ 'పేట' సినిమా ట్రైలర్‌లో చాలా అందంగా కనిపించారని ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అన్నారు. 'పేట' సినిమా ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఇందులో తలైవా స్టైలిష్‌గా కనిపించారు. ఈ ట్రైలర్‌కు మంచి స్పందన లభించింది. ప్రస్తుతం 'పేట ట్రైలర్' అనే హ్యాష్‌ట్యాగ్ ఇండియా ట్విటర్ ట్రెండింగ్‌లో రెండో స్థానంలో ఉంది. ఈ ట్రైలర్‌ను చూసిన వర్మ ట్విటర్ వేదికగా తన అభిప్రాయం పంచుకున్నారు. 'రజనీ ఒకేఒక్క సూపర్‌స్టార్. ఆయన 20 ఏళ్లు చిన్నవాడిలా.. 30 రెట్లు ఉత్సాహంగా కనిపిస్తున్నారు' అని వర్మ ప్రశంసించారు. 'పేట' సినిమాకు కార్తిక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. సన్‌పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో సినిమాను నిర్మిస్తోంది. త్రిష, సిమ్రన్ ఇందులో కథానాయికల పాత్రలు పోషించారు. విజయ్ సేతుపతి, మేఘా ఆకాశ్, బాబి సింహా, శశికుమార్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం సమకూర్చారు.

ఈ సినిమా షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు 'యూ/ఏ' ధ్రువపత్రం ఇచ్చింది. జనవరి 10న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. 'పేట'ను వివిధ భాషల్లోనూ విడుదల చేయాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారట.

## రివ్యూ: సింబా

బాలీవుడ్‌లో దూకుడు మీదున్న కథానాయకుడు రణ్‌వీర్ సింగ్. అలాంటి ఎనర్జిటిక్ స్టార్ హీరోతో 'సింబా' లాంటి సినిమా చేస్తే తప్పకుండా ఆడుతుందన్న అభిప్రాయం ప్రేక్షకుల్లో ఉంటుంది. అదీకాకుండా తెలుగులో ఎన్టీఆర్ నటించిన 'టెంపర్' సినిమాకు ఇది రీమేక్. అందులోనూ రోహిత్ శెట్టి దర్శకుడు అనగానే సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. మరి 'సింబా' ఎలా ఉన్నాడు? 'టెంపర్'లాగే ఈ చిత్రం కూడా విజయం సాధిస్తుందా? చూద్దాం.

కథేంటంటే: సంగ్రామ్ భాలేరావ్ అలియాస్ సింబా (రణ్‌వీర్) ఓ అవినీతి పోలీసు అధికారి. డబ్బులు తీసుకుని అక్రమాలకు పాల్పడుతుంటాడు. పోలీసు ఉద్యోగంలోకి వచ్చింది డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతోనే అంటుంటాడు. ఈ నేపథ్యంలో అతనికి షగున్ (సారా అలీ ఖాన్) పరిచయం అవుతుంది. ఇద్దరూ ప్రేమించుకుంటారు. షగున్‌తో పాటు ఆక ృతి (వైదేహి పరశురామి) అనే వైద్య విద్యార్థినితో కూడా సింబాకు స్నేహం ఏర్పడుతుంది. ఆమె చదువుకుంటూనే మరోపక్క పేద పిల్లలకు చదువు చెప్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో తన వద్ద చదువుకునే పిల్లలకు దుర్వా(సోనూసూద్) సోదరులు మాదకద్రవ్యాలు అలవాటు చేస్తున్నట్లు ఆక ృతికి తెలుస్తుంది. వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టించడానికి ఆక ృతి పబ్‌కి వెళు తుంది. తమ గురించి వివరాలు సేకరిస్తోందని తెలిసి దుర్వా సోదరులు ఆమెను కిడ్నాప్ చేస్తారు. ఆ తర్వాత ఏం జరిగింది? సింబా ఆమెను కాపాడాడా? తదితర విషయాలు తెరపై చూడాల్సిందే.

ఎలా ఉందంటే: 'సింబా' చిత్రం 'టెంపర్'కు రీమేక్ అనగానే కేవలం పోరాట సన్నివేశాలను మాత్రమే రీమేక్ చేశామని గతంలో రోహిత్ శెట్టి వెల్లడించారు. కానీ సినిమా చూస్తున్నంతసేపు 'టెంపర్' చిత్రాన్ని చూస్తున్నట్లే ఉంటుంది.



అక్కడక్కడా చిన్న మార్పులు చేసినప్పటికీ కథలో మాత్రం ఏ మార్పూ కనిపించదు. సినిమాలో రోహిత్ శెట్టి మార్క్ కనపడింది. కొన్ని చోట్ల సల్మాన్ నటించిన 'దబాంగ్' ఛాయలు కూడా కనిపించాయి. అయితే కొన్ని చోట్ల సీరియస్‌గా పోరాట సన్నివేశాలు జరుగుతుంటే అందులోనూ కామెడీని జోడించాలనుకున్నారు రోహిత్. పోరాట సన్నివేశాల మధ్యలో పాటలు, డ్యాన్స్‌లతో కూడిన సన్నివేశాలు రావడంతో లాజిక్ మిస్సవుతుంది. నిర్మాణ విలువలు ధర్మ ప్రొడక్షన్స్‌కు తగ్గట్టు రిచ్‌గా ఉన్నాయి. పాటలు కూడా వినసొంపుగా ఉన్నాయి. ఎవరెలా చేశారంటే: ఇది రణ్‌వీర్ వన్ మ్యాన్ షో. అవసరమైన చోట్ల హీరోయిజాన్ని, కామెడీని బాగా పండించాడు. వచ్చీ రాని ఆంగ్లంలో రణ్‌వీర్ చెప్పే డైలాగులు నవ్వులు తెప్పిస్తాయి. సారా అలీ ఖాన్ అందంగా కనిపించారు. ఆమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేదు. పాటల వరకే పరిమితం అయ్యారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ పోలీసుగా అతిథి పాత్రలో నటించారు. అక్షయ్ కుమార్, తుషార్ కపూర్, కునాల్ ఖేము, శ్రేయాస్ తల్పాడే, అర్షద్ వార్సి, కరణ్ జోహార్ ఓ పాటలో కనిపించి కాసేపు అలరిస్తారు. ప్రకాశ్‌రాజ్, సోనూ సూద్, వైదేహి తదితరులు తమ పాత్రల మేర చక్కగానే నటించారు.



# పేదరికంపై గెలుపుకే ఆదరణ



## అనకాపల్లి సభలో ముఖ్యమంత్రి

అనకాపల్లి: పేదరికంపై గెలుపుకే ఆదరణ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్రంలో మూడవ దఫ ఆదరణ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 2014 లో ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా విజయవాడలో మొదటి విడత ఆదరణ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రెండవ విడత తిరుపతిలో ఏర్పాటు చేసామని, మూడవది అనకాపల్లిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచీకరణ, ఆదునీకరణ నూతన టెక్నాలజీ వంటి వాటిని చేర్చి కులవృత్తుల వారు అంది పుచ్చుకోవాలని ఆదరణ ద్వారా అవసరమైన పనిముట్లను ఎక్కువ సబ్సిడీతో లబ్దిదారులకు అంధజేయడం జరిగిందన్నారు. చేతి, కుల వృత్తులు కనుమరుగవుతున్న తరుణంలో ఆదరణ పథకం వారికి ఎంతగానో అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన తర్వాత అందరూ రాష్ట్ర అభివృద్ధిపై భవిష్యత్‌పై భయపడటం జరిగిందన్నారు. అప్పటిలో నేను అండగా ఉంటానని పెద్ద కుమారిడి రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరిగిందని చెప్పారు హక్కుల కోసం పోరాటం చేస్తూనే అందరికి అండంగా ఉంటున్నానన్నారు. అర్హులైన వారందరికి 1000 రూపాయలు ఫించను ఇవ్వడంతో పాటు, చంద్రన్న భీమా వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా అమలు కాని, అనేక సంక్షేమ పథకాలు ఇక్కడ అమలు జరుగుతున్నాయన్నారు. 30 లక్షల ఇల్లులు మంజూ చేసిన ఘనత తెలుగుదేశ ప్రభుత్వానిదే అన్నారు. 83వేల కోట్లు ఇందుకు ఖర్చుచేయడం జరిగిందన్నారు. 2022 నాటికి ఇల్లులేని పేదలు రాష్ట్రంలో ఉండకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. రాబోయే జన్మభూమిలో సంక్షేమ పథకాలు అమలు కాని వారు అర్హులైన వారు అందరూ ధరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరి కల్లలో వెలుగు ఆనందం చూడాలనే ఉద్దేశ్యంతో ప్రణాళికబద్ధంగ పనిచేస్తున్నామన్నారు. అవినీతి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. పనిచేయడమే నా బలహీనతని చెప్పారు. నన్ను విమర్శించే హక్కు ఎవరికి లేదన్నారు. ఆర్ధిక అసమానత లేని సమాజం కోసం, పనిచేస్తున్నానన్నారు. ఐదుకోట్ల మంది రాష్ట్ర ప్రజల కోసం రాజీలేని తన పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు.

### అనకాపల్లికి వరాల జల్లు

అనకాపల్లి ఈసందర్బంగా ఆయన వరాల జల్లు కురిపించారు. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు అవంతి శ్రీనివాసరావు కోరిన కోర్కెలకు ఆయన ఆమెద ముద్ర వేసారు. తుమ్మపాల ఆనకట్టకు 24 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని, దీనిద్వారా 10వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ప్రకటించారు. గోదావరి నీరు విశాఖకు కుడికాలువద్వారా అందించే బాధ్యత నాదని దీని ద్వారా సాగునీరు, లభిస్తుందని, చెప్పారు. వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని మరింత ఆదునీకరిస్తామన్నారు. పశువైద్య యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ముస్లిముల కోసం ఎకరం స్ధలం కేటాయించి నిధులు మంజూరు చేసి మధర్సా నిర్మిస్తామని చెప్పారు. నూకాలమ్మ గుడికి ఐదు కోట్ల రూపాయుల మంజూరు చేస్తామని చెప్పారు. జిప్లస్ 3 ద్వారా అందరికీ ఇళ్లు నిర్మిస్తామన్నారు. కశింకోట ఎదురుపర్తికి ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి నిధులుమంజూరు చేస్తామన్నారు. జూనియర్ కాలేజీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 1985లో కోట్ల రూపాయలు అనకాపల్లిని అభివృద్ధిచేసానని అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తామన్నారు. బిజేపి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ లాలూచీ రాజకీయాలను గుర్తించి తెలుగుదేశంపార్టీని గెలిపించాలని కోరారు.

### ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

అనకాపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కార్యకర్తలు, నాయకులు అభిమానులు, అధికారులు, ఘనస్వాగతం పలికారు. రేబాకలో ఏర్పాటు చేసిన హెలీపేడ్‌కు మూడుగంటలకు ఆయన చేరుకున్నారు. ఈసందర్బంగా ఆయనకు మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, కింజరపు అచ్చెంనాయుడు, అయ్యన్నపాత్రుడు



ఎమ్మెల్యేలు పీలా గోవిందసత్యనారాయణ, పంచకర్ల రమేష్‌బాబు, గిడ్డిఈశ్వరీ, పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, గణబాబు, వెలగపూడి రామకృష్ణ, బుద్ద నాగజగదీష్ మళ్ల సురేంద్ర డాక్టర్ సత్యవతి, తదితరులు స్వాగతం పలికారు, అక్కడ నుండి నేరుగా శంకరం మీదుగా అనకాపల్లి సుంకరమెట్ట నుండి చేపలబజార్, చిననాల్గురోడ్ల జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి స్టేడియంకు చేరుకున్నారు. ఈసందర్బంగా పేదరికంపై గెలుపు మెగా గ్రౌండింగ్ మేళాను ప్రారంభించారు. పలువురు లబ్దిదారులకు కుట్టుమిషన్లు తదితర పనిముట్లను పంపిణీ చేసారు. వారిచేత ప్రభుత్వ తీరుపై మాట్లాడించారు. ఈసందర్బంగా ఆయన పర్యటించిన రోడ్డంతా పసుపుమయంగా మారింది. పార్టీ శ్రేణులు చూపించిన ఆదారాభిమానాలను జీవితంలో మర్చిపోలేనని కార్యకర్తల హర్షద్వానాల మద్య, ప్రకటించారు. ముందుగా ఎమ్మెల్యే పీలా, ఎంపీ అవంతి మాట్లాడారు. అనంతరం డిసిఎంఎస్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఆదరణ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో మలసాల ధనమ్మ, ఆర్ఈసిఎస్ చైర్మన్ రమణరావు, కొణతాల వెంకటసావిత్రి, కొణతాల వెంకటరావు, కొణతాల శ్రీనివాసరావు, డాక్టర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ గురువు, నిత్య ప్రజాసేవకుడు

## ద్రోణంరాజు సత్యనారాయణ

విశాఖపట్నం: నిష్కళంక కాంగ్రెస్‌వాది ద్రోణంరాజు సత్యనారాయణ అని పీసీసీ ప్రధాన కార్యదర్శి పక్కాల సూరిబాబు అన్నారు. ద్రోణంరాజు సత్యనారాయణ 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిరిపురం కూడలిలోని ద్రోణంరాజు సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పక్కాల సూరిబాబు మాట్లాడుతూ ద్రోణంరాజు సత్యనారాయణ శిష్యరికంలో ఎంతోమంది సాధారణ కార్యకర్తలు జాతీయ, రాష్ట్రస్థాయికి ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. ద్రోణంరాజు రాజకీయ విశ్వవిద్యాలయంగా ఖ్యాతి పొందారన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో నేనున్నానని కార్యకర్తలకు భరోసా ఇచ్చి అండగా నిలిచి తద్వారా కాంగ్రెస్ పార్టీని బోలపేతం చేశారన్నారు. విశాఖపట్నం నుంచి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎదిగిన నాయకుడు ద్రోణంరాజు సత్యనారాయణ ఒక్కరేనన్నారు.

# బంగారం, వెండి పరుగులు

## ఒక్క రోజే రూ.600 పెరిగిన వెండి ధర

దిల్లీ: అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ప్రభావం, దేశీయంగా కొనుగోళ్ల మద్దతుతో బంగారం, వెండి ధరలకు రెక్కలొచ్చాయి. బులియన్ మార్కెట్‌లో పసిడి ధర రూ.32,500 మార్క్ దాటగా.. వెండి ధర శుక్రవారం ఒక్క రోజే రూ.600 పెరిగింది.

అంతర్జాతీయంగా పసిడి పెట్టుబడులు పెరగడంతో పాటు దేశీయంగా నగల వ్యాపారుల నుంచి బంగారానికి గిరాకీ పెరిగింది. దీంతో శుక్రవారం బులియన్ మార్కెట్లో 10 గ్రాముల పుత్తడి ధర రూ.170 పెరిగి రూ. 32,620 చేరింది. అటు వెండి కూడా బంగారం దారిలోనే పయనిస్తోంది.

# మత్స్యకారులందరికీ బయోమెట్రిక్ కార్డులు

## జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి

విశాఖపట్నం: జిల్లాలోని తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకారులందరికీ బయోమెట్రిక్ గుర్తింపు కార్డులు తప్పక ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి తీర్రపాంత పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీర్రపాంత రక్షణలో భాగంగా పహరా నిర్వహించే కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు గుర్తించేందుకు సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులందరికీ తప్పక బయోమెట్రిక్ గుర్తింపు కార్డులు ఉండాలన్నారు. 42,115 మంది మత్స్యకారులలో 37,614 మందికి గుర్తింపు కార్డులు జారీ చేసినప్పటికీ, మిగిలిన 268 మత్స్యకారులకు వెంటనే మంజూరు చేయించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మరబోట్లను గుర్తించేందుకు వీలుగా అధికారిక రంగులను తప్పక వేయించాలన్నారు. తీర ప్రాంత రక్షణను గూర్చి, రక్షక దళాలను గూర్చి తెలియజేస్తూ సముద్రంలో వేటకు వెళ్ళినప్పుడు గుర్తింపు కార్డు ఎంత ముఖ్యమో మత్స్యకారులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వీలైనంతవరకు మత్స్యకారులు కూడా కోస్టుగార్డు పోలీసులకు సహకారం అందివ్వాలన్నారు. సముద్రంలో ఎక్కువ దూరం వేటకు వెళ్లరాదని, సరిహద్దులను దాటి వెళ్ళినట్లయితే ప్రమాదం ఉంటుందన్నారు. విపత్తుల సమయంలో మత్స్యకారుల బోట్లను ఎక్కడ ఉన్నది గుర్తిం చేందుకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు ఉండాలన్నారు. పూడి మడక, పెంటకోట గ్రామాలలో జెట్టీల నిర్మాణానికి స్థలం మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తీర్రపాంత రక్షక పోలీస్ స్టేషన్లలో ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. సాగరంలో ప్రమాదాలు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్షక దళాలు తేలికగా గుర్తుపట్టేందుకు అనుసరించవలసిన పద్ధతులను గూర్చి మత్స్యకారులకు అవగాహన



కల్పించాలన్నారు. జిల్లాలోని తీర ప్రాంతంలో 63 మత్స్యకార గ్రామాలు ఉండగా వాటిలో 43 వేట తీసుకు వచ్చే గ్రామాలు ఉన్నట్లు మత్స్యశాఖ ఎ.డి. పి.లక్ష్మణరావు తెలిపారు. ఈ సమావేశంలో మెరైన్ పోలీస్ అడిషనల్ ఎస్పీ పి వెంకటరామిరెడ్డి పోలీసు అధికారులు షేక్ హుస్సేన్, ఈ.నరసింహారావు, డి వి జె రమేష్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు పి లక్ష్మణరావు కోస్టు గార్డు అధికారులు కెప్టెన్ తివారి, కర్నల్ తనూజ్ బంటా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మార్గశిర శుక్రవార పూజలు

బురుజుపేట: ఉత్తరాంధ్ర భక్తుల కొంగుబంగారం, సత్యంగల తల్లి అయిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి మార్గశిర మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 38 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా క్లాసికల్ డాన్స్ ఆహూతులను అలరించింది. నేడు సాయంత్రం కనక మహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాలయమైన సీతారామచంద్ర స్వామి ఆలయం నుండి అమ్మవారి రథ యాత్ర నిర్వహించబడుతుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. 30వ



తేదీ ఆదివారం సాయంత్రం అర్చక సభ ఏర్పాటు చేసి తగు సత్కారం చేయబడుతుంది. ఆఖరి శుక్రవారం అనగా జనవరి 3వ తేదీన విఐపిలకు, వివిఐపిలకు దర్శనానికి అనుమతించడంతో సామాన్యభక్తులకు అమ్మవారి దర్శనంలో అంతరాయం కలుగుతుందని కార్యనిర్వహణాధికారి మాధవి తెలిపారు.






# విశాఖ ఉత్సవ్‌లో పుష్పాల అలంకరణ దృశ్యమాలిక










VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com